ANDHRA JYOTI, VIJAYAWADA Regd; No. HVJ 37

ఆంధ్రజ్యోతి

ఉదయం

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

★★★ Telephones: 74212, 74343

సంపుటి 15
సంచిక 108

విజయవాడ, అక్టోబరు 19, 1974 శనివారం

6 పేజీలు
25 పైసలు

123068

చనిపోయిన వ్యక్తిచే హోటల్ నిర్వహణ

కోడికోడ్. అక్టోబరు 18— బెల్గాం కోర్టులో కొంత కాలం క్రితం తనిపోయినట్లుగా పత్రాలు దాఖలు చేయబడిన వ్యక్తి ప్రతికి వుండిరమే కాకుండా, ఆంధ్రప్రదేశ్‌లోని వద్వాడు అనే చోట హోటల్ నడుపు తున్న సమాచారం ఒకటి నేడు తెలిసింది.

అతడి పేరు మహ్మద్ గౌస్ అనే ఎం. డి. గౌస్. గతంలో బంగారం స్మగ్లింగ్ కేసులో నేరస్థుడు. ఆ కేసు సందర్భంగా గౌస్ తమ్ముడిని, అల్లుడిని పోలీసులు నేడు ఇక్కడ అరెస్టు చేశారు.

దొంగ పత్రాలను సృష్టించిన ఏ లు గుమాస్తా కోసం పోలీసులు ఇపుడు అన్వేషిస్తున్నారు.

ఇమీస్ ఇమిటాల్

జీర్ణ శక్తిని, ఆకలిని కలిగించు రసాయన టానిక్. బలమును కలిగించును. రక్త వృద్ధిని చేయును.

అన్ని మందులషాపులలో దొరకును. 220 మి.లీ. కీ సా రు.7-50

ఇండియన్ మెడిసిన్ ఇండస్ట్రీస్,
దూబగుంట నివాస్ — విజయవాడ-2.

నవంబర్ 7న రాష్ట్ర ఎం.పి.ల సమావేశం

ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్. అక్టోబరు 18— రాష్ట్రం ఎదుర్కొంటున్న పెక్కు సమస్యల గురించి చర్చించడానికి ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఎం. పి.ల సమావేశం నవంబర్ 7వ తేదీన ఇక్కడ జరుగుతుంది.

ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు నేడిక్కడ పత్రికలవారితో మాట్లాడుతూ ఈ సమావేశానికి హాజరుకావలసిందిగా ఆంధ్రప్రదేశ్‌కు చెందిన కేంద్ర మంత్రులను కూడా ఆహ్వానించగలమని తెలియచేశారు.

ఒరిస్సాకు అయిదు వేల టన్నుల బియ్యం

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్. అక్టోబర్ 18— ఒరిస్సా ప్రభుత్వం విజ్ఞప్తి మేరకు ఆ రాష్ట్రానికి అయిదు వేల టన్నుల బియ్యం సరఫరా చేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించినట్లు ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నేడిక్కడ విలేకరులతో చెప్పారు.

వంశధార ప్రాజెక్టు పనికోసం మరో 25 లక్షల రూపాయల మంజూరు చేయడం జరిగిందని కూడా ఆయన చెప్పారు.

గాంధీజీ కలలుగన్న సౌభాగ్యవంతమైన భారత దేశాన్ని నిర్మించడానికి కాంక్షియ, సాంకేతిక విజ్ఞానం వ్యవసాయదారులకు సహాయకారిగా వుండేట్టు చూడాలని శ్రీ యు. ఎన్. ఢేబర్ సూచించినట్టు కొచ్చిన్ వార్త.

డి. సి. సి. ల సభ్యుల జాబితా

ఒకటి, రెండు రోజులలో ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్. అక్టోబరు 18— జిల్లా కాంగ్రెసు కమిటీ సభ్యుల జాబితాలను ఎ. ఐ. సి. సి. ఆమోదించినట్లు ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు శ్రీ వీరమాత వేని వెంకటనారాయణ నేడు ప్రకటించారు.

ఈ జాబితాలను ఒకటి, రెండు రోజులలో ప్రచురిస్తామని ఆయన అన్నారు.

జంటనగరాలలో ఈద్ ప్రార్థనలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాదు. అక్టోబరు 18— అరు లక్షల మందికి పైగా ముస్లింలు వివిధ మసీదులలో నేడు జరిపిన రంజాన్ ఈద్ ప్రార్థనలు. అల్లాహో అక్బర్ నాదాలతో జంటనగరాలు ప్రతిధ్వనించాయి. రంజాన్ ఉపవాస దీక్షకు నిన్న చివరిరోజు.

ముస్లింలు ప్రధానంగా చారిత్రాత్మకమైన రెండు మసీదులలో ప్రార్థనలు జరిపారు. చార్మినార్ సమీపంలోని మక్కా మసీదులో రెండు లక్షల మంది ప్రార్థనలు జరిపారు. మీర్ ఆలంమండీలోని ఈద్‌గా వద్ద కూడా రెండు లక్షల మంది ప్రార్థనలు జరిపారు. మసీదులలో తగినంత జాగా లేకపోవడంతో కొన్ని చోటలందు రోడ్లమీదనే ప్రార్థనలు చేశారు. మసీదులను తప్పించి ట్రాఫిక్‌ను విపరీత ప్రక్కమార్గాలకు మళ్ళించేందుకు పోలీసులు విస్తృతమైన ఏర్పాట్లుచేశారు.

నేడుముస్లింలకు రెండుపండుగలు ఈద్ శుక్రవారం కలసివచ్చాయి. సాధారణంగా రంజాన్ పండుగ శుక్రవారంనాడు రాదు.

అంతేకాక, నగరంలోని పెద్ద ముస్లిం కుటుంబాలు, పాకిస్తాన్‌తో తిరిగి తపాలా సౌకర్యాలు పునరుద్ధరణ జరగడంపట్ల ఆనందంలో వున్నాయి.

ఆటో రిక్షాలు, టాక్సీల క్రయవిక్రయాలు అధిక సంఖ్యాకులు ముస్లింలు కావడంతో స్వల్ప సంఖ్యలో మాత్రమే వాహనాలు రోడ్లమీద కనిపించాయి. పలువురు హిందువులు తమ ముస్లిం మిత్రులకు ఈద్ ముబారక్ (పండుగ శుభాకాంక్షలు) అందజేశారు. ముస్లింలు తమలో తాము శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఆలింగనం చేసుకునే దృశ్యాలు ఎక్కడచూసినా కనిపించాయి.

ముస్లింలు బృందాలు, బృందాలుగా కాళ్లు, అదేవిధ వాహనాలలో నగరంలో తిరిగడం కనిపించింది.

బొంబాయి

బొంబాయి. అక్టోబరు 18 — నేటి ఉదయం ఇక్కడి అజాద్ మైదానంలో వేలాదిమంది ముస్లింలు సామూహిక ప్రార్థనలు జరిపారు. ప్రార్థనలో రాష్ట్ర మంత్రులు, ముస్లిం దేశాల ప్రతినిధులు పాల్గొన్నారు. అంజుమన్-ఇ-ఇస్లాం హైస్కూల్‌లో శ్రీ. పురుషుల సంయుక్త ప్రార్థనలు జరిగాయి.

కలకత్తా

కలకత్తా. అక్టోబరు 18— కలకత్తా మైదానంలో నేటి ఉదయం కలకత్తా విధ్వంసక్ కమిటీ ఏర్పాటుచేసిన ప్రార్థనా సమావేశంలో సుమారు అరవైమంది ముస్లింలు రంజాన్ ప్రార్థనలు చేశారు.

ముఖ్యమంత్రి శ్రీ ఎస్. ఎస్. రాయ్ ప్రసంగిస్తూ, శాంతిసామరస్యాలు కలిగి వున్నందుకు ప్రజలను అభినందించారు. ప్రార్థనలో రాష్ట్ర మంత్రులు, ఇతర అధికారులు, అధికారులు పాల్గొన్నారు.

అమృత్‌సర్

అమృతసర్, అక్టోబరు 18— ఇక్కడి ఫైరుద్దీన్ మసీదువద్ద నేడు జరిగిన రంజాన్ ప్రార్థనలలో వివిధ రాష్ట్రాలు, అస్సాం నిర్వాసితులు చెందిన నాలుగువేలమంది పాల్గొన్నారు. మసీదు ప్రధాన అధిపతి హాఫీజ్ మహమ్మద్ ప్రసంగిస్తూ, దేశ అభివృద్ధి, సమైక్యత కోసం ఇతర మతాలవారితో చేతులుకలిపి కృషిచేయాలని కోరారు.

జమ్మూ — కాశ్మీర్

శ్రీనగర్, అక్టోబర్ 18— జమ్మూ-కాశ్మీర్ అంతటా నేడు రంజాన్ పండుగ సైభవంగా జరిగింది. షేక్ అబ్దుల్లా, మౌల్వీ ఫరూఖ్ వర్గాల మధ్య ఘర్షణలు జరుగకుండా అధికారులు కట్టుదిట్టమైన భద్రతలు తీసుకున్నారు.

ఇది 64 సెంటిమీటర్ల ఎత్తుగల విష్ణుమూర్తి కాంస్య విగ్రహం. దీన్ని జనవరిలో కలకత్తాలోని వంగీయ సాహిత్య పరిషత్తు నుంచి ఎవరో అపహరించారు. ఇప్పుడు ఈ కళాఖండం బోస్టన్ మ్యూజియంనుంచి తిరిగి ఇండియాకు కొనితెచ్చారు. దీన్ని అమ్మాజియం 50 వేల డాలర్లకు కొన్నదట

అధికోత్పత్తిసాధనకై అత్యవసర చర్యలు

కేంద్ర వ్యవసాయశాఖ నూత్న కార్యక్రమం

న్యూఢిల్లీ, అక్టోబరు 18— గత పది రోజులుగా దేశ మంతటా పడిన వర్షాలు దృష్ట్యా, రబీప్ సీజన్‌లో మిగిలిన కాలానికి, రాబోయే సీజన్‌లోను ఉత్పత్తి పెంచడంకోసం కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ కార్యక్రమాన్ని రూపొందించింది.

ఈ పది రోజులలో కురిసిన వర్షాలు తొమ్మిది. రాగి, సజ్జ వంటి పంటలకు ప్రయోజనకరమని భారత వ్యవసాయ పరిశోధన మండలి డైరెక్టరు జనరల్ శ్రీ ఎం.ఎస్. స్వామినాథన్ అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో అమలు పరచనున్న ఈ కార్యక్రమంలో విస్తృతంగా విత్తులు వేయడం, సరైన వ్యవసాయ పద్ధతుల గురించి ప్రచారం, విత్తనాలు, ఎరువులవంటి వ్యవసాయోపకరణాలు తగిన కాలంలో సరఫరా చేయడం, చీడల నివారణ, కాష్ఠీయపద్ధతులలో పంటలు పండించడం, శిక్షణా కార్యక్రమంవంటి చర్యలున్నాయి.

దేశంలోగల 40 శాతం సాగుచేయ్య దూముల విషయంలో కూడా ప్రత్యేకమైన వ్యూహం రూపొందించడం ఈ కార్యక్రమాలలో ఒకటి.

వచ్చే 15 రోజులలో ఈ కార్యక్రమాలను అమలు జరుపుతారు.

కోతకు సిద్ధంగావున్న వేలుజాతి తొన్న పంటను కూడట్టానికి రెండు మూడు సెంటీమీటర్ల ఎత్తువరకు వదలికోయాలని ఆహార మంత్రిత్వశాఖ సూచించింది. దీనివల్ల ఆదే పంట తిరిగి పిలకలువేసి, రెండవసారి పంటకు దారాలదని పేర్కొన్నది.

ఈ విధంగా కోసిన తర్వాత మొళకకొద్దిగా నత్రజని ఎరువులువేసి, తిరిగి నాట్లు దున్నాలని కూడా తెలిపింది.

ఈ కొత్త కార్యక్రమం అమలుకోసం 20 లక్షల టన్నుల రసాయనిక ఎరువులు లభించజేయనున్నట్టు శ్రీ స్వామినాథన్ తెలిపారు.

ఎరువుల అవసరాలను అదుకోవడం కోసం, 'పచ్చిఆకుల ఎరువులు' ఉత్పత్తి చేసే యూనిట్లను ప్రచారంచేయాలని రాష్ట్ర ప్రభుత్వాలను కోరినట్టు ఆయన చెప్పారు.

దేశంలో మతసామరస్యం ఆవశ్యకత: రంజాన్ సందర్భంలో రాష్ట్రపతి ఉద్బోధ

న్యూఢిల్లీ, అక్టోబర్ 18— ప్రజలందరూ మతసామరస్యంతో మెలగాలని రాష్ట్రపతి ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ నేడు విజ్ఞప్తిచేశారు.

రాజధానిలోని దర్గా వద్ద రంజాన్ పండుగ సందర్భంగా జరిగిన ప్రార్థనా సమావేశంలో పాల్గొన్న వారి నుద్దేశించి ఆయన ప్రసంగించారు.

సమావేశానికి లక్షమంది హాజరయ్యారు. మరి పెక్కువేలమంది ఇతర మసీదులకు వెళ్ళారు.

నగరంలో ఎక్కడిచూసినా విదేశ మతాలవారు తమ ముస్లిం స్నేహితులకు పండుగ శుభాకాంక్షలు తెలుపుకోవడం కన్పించింది. రెండు యూనివర్శిటీ ఆవరణలలోను పండుగ వాతావరణం నెలకొనివుంది.

ఉదయం రాష్ట్రపతి వర్గకు ప్రధాని శ్రీమతి గాంధీ, ఉప రాష్ట్రపతి శ్రీ జట్టి, కేంద్ర మంత్రులు, దౌత్య ప్రతినిధులు వెళ్ళి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

దేశవ్యాప్తంగా ఈద్ ప్రార్థనలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 18— దేశంలోని

(మిగతా 4 వ పేజీలో)

దులీప్ ట్రోఫీ పైనల్స్

దక్షిణ మండలంచే మూడు వికెట్లకు 81 పరుగులు

హైదరాబాద్, అక్టోబర్ 18— నేడిక్కడ ప్రారంభమైన దులీప్ ట్రోఫీ క్రికెట్ పైనల్స్‌లో నేడు మొదటిరోజు ఆట ముగిసే సరికి దక్షిణ మండలం జట్టు మూడు వికెట్లు నష్టానికి 81 పరుగులు చేసింది.

అంతకుముందు పశ్చిమ మండలం జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 102 పరుగులకే కుప్పకూలింది.

దక్షిణ మండలం జట్టులో నేడు ఆడి మగిసేసరికి విశ్వనాథ్ 38, పటౌడీ 18 పరుగులతో నాటౌట్‌గా ఆడుతున్నారు.

(తొలి వార్తలు 5 వ పేజీలో)

"భావంలో, ఆచరణలో సమైక్యత అవసరం"

హైదరాబాద్‌లో డాక్టర్ చెన్నారెడ్డి ఉద్ఘాటన

("ఆంధ్రజ్యోతి" ప్రతి ధి)

హైదరాబాద్, అక్టోబర్18— భావంలో ఐక్యత, ఆచరణలో ఐక్యత ద్వారా ఈ దేశ ప్రజలలో ప్రజాస్వామ్యంపట్ల విశ్వాసం కల్పించవలసిన అవసరం రాజకీయవేత్తలపై కలదని డాక్టర్ వి. చెన్నారెడ్డి తన సాయంత్రం చెప్పారు.

ఉత్తరప్రదేశ్ రాష్ట్ర గవర్నర్‌గా నియమితులైన సందర్భంలో ఆయన గౌరవార్థం పి. సి. సి. కార్యాలయంలో ఏర్పాటు చేసిన సన్మాన సభలో ప్రసంగిస్తూ డాక్టర్ చెన్నారెడ్డి పై విధంగా అన్నారు.

ఈ నాడు దేశంలో ఏర్పడిన సమస్యలు దేశ విభజన జరిగిన నాటికంటె క్లిష్టతరంగా వున్నాయని, దేశం చారిత్రిక చిక్కులలో వున్నదని అంటూ ఈ చిక్కుల నుంచి బయట పడాలంటే రాజకీయవాదులంతా భావంలో, ఆచరణలో సమైక్యంగా పనిచేయాలని డాక్టర్ రెడ్డి కోరారు.

ఇన్ని రోజులుగా రాజకీయ రంగంలో పనిచేస్తూ గవర్నర్ పదవి స్వీకరించడంలో బాధ్యతలను డాక్టర్ చెన్నారెడ్డి ప్రస్తావిస్తూ పై విధ్యుక్తమైన పాత్రను నిర్వహించగలిగిన నాచే సమర్థతనిపించుకుంటానని ఆయన అన్నారు.

ఈ కొత్త పాత్రను నిర్వహించడంలో శక్తివంచనలేకుండా కృషిచేస్తామని డాక్టర్ చెన్నారెడ్డి చెప్పారు.

ప్రజా జీవితంలో ఏ పాత్ర వహించినా ప్రజల శ్రేయస్సును క్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని చేస్తే పై విధ్యుక్తమైన పాత్రను ప్రజలకు ఆమోదకరంగా నిర్వహించగలుగుతారని డాక్టర్ చెన్నారెడ్డి అన్నారు.

ఆంధ్రప్రదేశ్ నుంచి, యు. పి. గవర్నర్

(మిగతా 4 వ పేజీలో)

దొంగ చెక్కులద్వారా 28 లక్షల అపహరణ: వారణాసి సర్కిల్‌లోని ఇరిగేషన్‌శాఖలో

వారణాసి, అక్టోబరు 18—వారణాసి సర్కిల్‌లో రాష్ట్ర ఇరిగేషన్‌శాఖకు చెందిన వివిధ డివిజన్లలో సుమారు 28.66 లక్షల రూపాయల మేరకు లక్రమ వినియోగం జరిగిన మూడు కేసులను కనుగొన్నట్టు అధికార ప్రతినిధి ఒకరు చెప్పారు.

గత ఆర్థిక సంవత్సరంలో దొంగ సంతకాలుచేసిన చెక్కుల ద్వారా ఈ మొత్తాన్ని తీసుకున్నట్టు ఆరోపించారు.

అయిదు లక్షల విలువగల అశోక స్తూపం పట్టివేత

కలకత్తా, అక్టోబర్ 18—అయిదు లక్షల రూపాయల విలువగల బంగారు అశోక స్తూపాన్ని సెంట్రల్ కలకత్తాలోని ఒక దుకాణంనుంచి పట్టిన బెంగాల్ కస్టమ్స్ అధికారులు నేడు స్వాధీనం చేసుకున్నారు.

ఈ స్తూపాన్ని నేపాల్‌నుంచి అపహరించినట్టు అనుమానిస్తున్నారు.

బొంబాయిలో 10 మంది అరెస్ట్

బొంబాయి, అక్టోబర్ 18 — బొంబాయిలోని వివిధ ప్రాంతాలలో సి.బి.డి. క్రైమ్ బ్రాంచి అధికారులు నిన్న దాడులు జరిపి మొత్తం 19 వేల రూపాయల విలువ గల 100 కిలోల బియ్యం, 4 వేల కిలోల గోధుమపిండి, మూడు వేల లీటర్ల దొంగిలించిన పర్నెస్ ఆయిల్ స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా 10 మందిని అరెస్టుచేశారు.

బొంబాయి విమానాశ్రయంలో 23 వేల విలువగల డాలర్ల స్వాధీనం

బొంబాయి, అక్టోబరు 18 — 23 వేల రూపాయల విలువగల స్టెర్లింగ్, అమెరికా డాలర్లను కస్టమ్స్ అధికారులు ఇక్కడ విమానాశ్రయంలో ఒక నగర వ్యాపారస్థుని వద్దనుంచి స్వాధీనం చేసుకున్నారు.

ఆ వ్యాపారస్థుడు న్యూయార్క్ వెళ్ళడానికి ఇక్కడినుంచి పారిసు గతరాత్రి ఎయిర్ ఫ్రాన్స్ విమానంలో బయలుదేరాడు.

ఏడువేల విలువగల బియ్యం పట్టివేత

బెంగళ్‌పట్టు, అక్టోబర్ 18—ఏడువేల రూపాయల విలువగల 27 బస్తాల బియ్యాన్ని మూడు లారీలనుంచి, ఒక రవాణా బస్సు నుంచి గత రాత్రి అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

లారీలను తిరుపులపూర్‌వద్ద పట్టుకోగా, బస్సును వాలాజాబాద్ సమీపంలోని వారణాసివద్ద పట్టుకున్నారు.

మెడికల్ ఎంట్రెన్స్

కొత్త బాచ్ క్లాసులు 26-10-74 నుండి

అడ్మిషన్లు 28-10-74 వరకే. ఎంట్రెన్సు పరీక్ష 24-11-74 వ తేదీన. దూర దూరికలకు ప్రత్యేక హాస్టెల్సు గలవు. (ముందుగా వచ్చినవారికి మాత్రమే)

పాత విద్యార్థులకు ప్రత్యేక క్లాసులు 28-10-74 నుండి

శాంతా కాలేజి | ఫోన్ : 21522, 4వ లైను, బ్రాడీపేట — గుంటూరు-2.

దసరా పండుగకు



క్రోప్ ఫ్రాబిక్స్

చేనేత వస్త్రాల చిల్లర అమ్మకంపై 10% ప్రత్యేక తగ్గింపు 10 నుండి 24 వ తేదీవరకు

(20 వ తేదీ ఆదివారము మినహా)

మా అన్ని విక్రయశాలల్లో యీ రిబేటు యివ్వబడును

జి. సూర్యం, బిజినెస్ మేనేజరు. వి. వి. గోపాలకృష్ణ, జాయింటు రిజిస్ట్రార్/పర్సన్ ఇన్‌చార్జి.

ఆంధ్ర చేనేత సహకార సంఘము లిమిటెడ్, విజయవాడ—3

ఆదాయం పన్ను అసిస్టెంట్ కమిషనర్ల రివర్షన్

ప్రభుత్వ చర్యవల్ల అధికారులలో అసంతృప్తి

న్యూఢిల్లీ, అక్టోబరు 18— ఆదాయం పన్ను అసిస్టెంట్ కమిషనర్‌లు 62 మందిని అకస్మాత్తుగా రివర్టుచేసి, జూనియర్ అధికారులను ఆ పదవులకు ప్రమోట్‌చేస్తూ ప్రత్యక్ష పన్నుల కేంద్రబోర్డు తీసుకున్న చర్య, ఆశాఖ అధికారులలో అసంతృప్తి, నిరాశకు దారితీసినట్టు తెలుస్తుంది.

దేశవ్యాప్తంగా గల ప్రధాన పన్నులపరవేతనిరోధకచర్యలకు సంబంధించి కొంతకాలంగా ఈ విధంగా రివర్షన్, ప్రమోషన్ ఉత్తర్వులు ఇవ్వడం దాదాపు తీవ్రతను సరిపోలేయగలదన్న భయం వ్యక్తమవుతున్నది.

అక్టోబరు తొమ్మిదవ తేదీన కేంద్ర మంత్రివర్గం పునర్వ్యవస్థీకరణం సందర్భంగా హడావిడిగా ఈ రివర్షన్ ఉత్తర్వు వెలువడింది. దీనివల్ల 62 మంది సీనియర్ అసిస్టెంట్‌లకు దెబ్బతగిలింది. వీరు క్లాస్-1 అధికారులుగా 12 ఏళ్ళకుపైగాను, మొత్తం మీద ఆదాయం పన్ను అధికారులుగా 20 ఏళ్ళు పనిచేసినవారు.

బెంగుళూరు, అక్టోబర్ 18— అధికారులు దొంగ రవాణాదారులపై దాడి ప్రారంభించడంతో కర్నాటకలోని స్మగ్లర్లు, వారి పద్ధతులదార్లు పూర్తిగా నిస్సహాయులై పడిపోయారని సెంట్రల్ ఎక్సైజ్ శాఖ కలెక్టర్ శ్రీ ఇ.ఆర్. శ్రీకాంత్ నేడు పి.టి.ఐ. విలేకరికి తెలియజేశారు.

సురేష్ మూవీస్

4 చక్రవాకం

ఈస్ట్‌మన్‌కలర్

నిర్మాత: డి.రామానాయుడు

దర్శకత్వం: వి.మధుసూదనరావు

వచ్చేవారం

NVKR

ఆంధ్రసీడెడ్ నవయుగఫిలింస్ | ఫైజాంగ విజయాసురేష్‌పిక్చర్స్

గుంటూరుజిల్లా మినహా ఆంధ్రకు హక్కుదార్లు: శ్రీవెంకటరమణాపిక్చర్స్, కాకినాడ.

1974 అక్టోబర్ 19 శనివారం	1974 అక్టోబర్ 20 ఆదివారం
శ్రీ ఆనంద నామ సంవత్సర ఆశ్వయుజ శు॥ పంచమి. మా॥ 3-30 అనురాధ ఉ॥ 9-44 వర్జ్యం: సా॥ 3-34 నుంచి 5-14 వరకు	శ్రీ ఆనంద నామ సంవత్సర ఆశ్వయుజ శు॥ షష్ఠి రా॥ 3-49 జ్యేష్ఠ ఉ॥ 10-44 వర్జ్యం రా॥ 7-19 నుంచి 8 55 వరకు

ఆంధ్రజ్యోతి

"తమసో మా జ్యోతిర్గమయ"

బీహార్‌లో మార్పు?

బీహార్‌లో నాయకత్వాన్ని మార్చడానికి కాంగ్రెస్ అధిష్ఠానవర్గం ఇప్పుడు సుముఖంగా వున్నదట. కాని, నాయకత్వాన్ని మార్చి నంతమాత్రాన బీహార్ పరిస్థితి మెరుగు కాగలదా?

శ్రీ అబ్దుల్ గఫూర్ ముఖ్యమంత్రి పదవి నుంచి వైదొలగితే, విచారించేవారు వుండరు. కాని, ఒక గఫూర్ వైదొలగితే, మరొక గఫూర్ రాదని నమ్మకం వున్నదా?

బీహార్ పరిస్థితిని పూర్తిగా భ్రష్టం చేయడం తప్పితే, శ్రీ గఫూర్ చేసిన ఘన కార్యం ఒక్కటైనా లేదు. చేయగల సమర్థత ఆయనకు లేదని ఎన్నడో తేలిపోయింది ఒక వేళ ఆయన ఏదైనా చేయదలచుకున్నా, చేయనివ్వని పరిస్థితి బీహార్‌లో వున్నది.

గద్దె ఎక్కిన కొన్ని నెలలకే శ్రీ గఫూర్ పట్ల కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీలోని అధిక సంఖ్యాకులకు మొగం మొత్తింది. నాటి నుంచి ఆయనను గద్దె దించాలని వారు ప్రయత్నిస్తూనే వున్నారు. ఈ అధిక సంఖ్యాకు లెవరో కాదు. రైల్వే మంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రా చెప్పు చేతలలోని వరంవారట.

కోరితే, శ్రీ మిశ్రా తానే బీహార్ ముఖ్యమంత్రి పదవిని స్వీకరించవచ్చునట. కాని, అది ప్రమాదకరమైన పని. అందువల్ల ఆయన ఢిల్లీనుంచి పాట్నాకు దిగారు. ఢిల్లీలోనే కూర్చుని ఇక్కడ ఒకరి జుట్టు ఒకరికి ముడి వేస్తూవుంటారు. ఒకరిని గద్దెదింపి మరొకరిని ఎక్కించడం ఆయనకు రెండవ ఉద్యోగధర్మం వలె వున్నది. ఆయనను అదలించడానికి కాంగ్రెసు అధిష్ఠానవర్గం ఎందువల్లనో సాహసించ లేకపోతున్నది.

శ్రీ గఫూర్‌ను వైదొలగమని ఆదేశించడం అధిష్ఠానవర్గానికి ఏమంత కష్టమైన పని కాదు. కాని, ఒక వైపు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ నాయకత్వాన ఉద్యమం సరిగా ఇదే లక్ష్యంతో సాగుతున్నది. కనుక శ్రీ గఫూర్‌కు ఉద్వాసన చెప్పడం శ్రీ జయప్రకాశ్ ఉద్యమ విజయంగా కనబడవచ్చు. ఇందువల్ల అసమ్మతి వర్గానికి సర్దిచెప్పి సంక్షోభాన్ని వాయిదా వేయడం జరుగుతున్నది.

కాని, ఇప్పుడు నాయకత్వం మార్పు తప్పనిసరి అయిన స్థాయికి అసమ్మతివర్గం ఆంబోళన వెళ్ళినట్లు తోస్తుంది. ఇంతేకాక, శ్రీ జయప్రకాశ్ ఉద్యమాన్ని ఎదుర్కొనడంలో కాంగ్రెసును అన్ని విధాల సమర్థిస్తున్న కమ్యూనిస్టు పార్టీ కూడా శ్రీ గఫూర్ నాయకత్వం మార్పును కోరుతున్నది.

కాని, నాయకత్వాన్ని మార్చినంత మాత్రంలో బీహార్ పరిస్థితులు చక్కబడగలవా? శ్రీ గఫూర్ స్థానంలో శ్రీ హరినాథ్ మిశ్రా ముఖ్యమంత్రి కావచ్చునంటున్నారు. ఈ మిశ్రా వచ్చినా, మరొక మిశ్రా వచ్చినా, బీహార్‌లో నేడు దాదాపుగా స్తంభించిపోయిన పరిపాలనను పునరుజ్జీవింపజేయగలరా అన్నదే ప్రశ్న. ఒక వైపున ఏడు నెలలుగా సాగుతున్న ఉద్యమంతో, మరొక వైపున దుర్భిక్షంతో, అధిక ధరలతో, కొరతలతో, ప్రభుత్వ యంత్రాంగంలోని అవినీతితో, అసమర్థతతో దుర్భర యాతనలకు లోనౌతున్న ప్రజానీకాన్ని ఒక ముఖ్యమంత్రిని మార్చి, మరొకరిని నియమించడం సంతృప్తిపరచగలదా? కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీలో ఐకమత్యాన్ని పునరుద్ధరించి శ్రీ జయప్రకాశ్ ఉద్యమాన్ని సమర్థంగా ఎదుర్కొనడానికి మాత్రమే నాయకత్వం మార్పును తలపెడితే అందువల్ల ప్రజలకు ఒరిగే దేమీ వుండబోదు

నేడు బీహార్‌లో కావలసింది సమర్థమైన, నీతి నిజాయితీలతో కూడిన నాయకత్వం, అక్కడ పేరుకుపోయిన సమస్యలన్ని క్షేమ చేయగల నాయకత్వం. ఇట్టి నాయకత్వాన్ని, సమర్థమైన పరిపాలనను ప్రసాదించలేక పోయిన తర్వాత, ముఖ్యమంత్రిని మార్చినా, అసెంబ్లీని రద్దుచేసి రాష్ట్రపతి పాలన విధించినా, ఫలితం వుండదు. శ్రీ జయప్రకాశ్ ఉద్యమం తప్పుదారి ప్రారంభించిన మాట నిజమైనా, దాన్ని సమర్థిస్తున్న వారిలో కేవలం అవకాశవాదులే ద్రోహులైనప్పటికీ నిజమైనా, దాన్ని ఎదుర్కొనడానికి ఇది పద్ధతి కాదు.

సీలేరు నదిపై జలవిద్యుత్ ప్రాజెక్టుల పురోగతి

మన రాష్ట్రం విద్యుత్ఖర్చు సంబంధ విషయంలో ప్రస్తుతం గడ్డు పరిస్థితిలో వుండి క్రమంగా ఒడుదుడుకులున్నది. గత నాలుగు సంవత్సరాలుగా వర్షాభావ పరిస్థితి ఏర్పడడంవల్ల, హుచ్‌ఖండ్ రిజర్వాయర్‌లో నీటిమట్టం బాగా తగ్గిపోవడంవల్ల రాష్ట్రంలో విద్యుత్శక్తి ఉత్పత్తి బాగా దెబ్బతిన్నది.

అయితే, మన రాష్ట్రి విద్యుత్శక్తికోర్టు అధ్యక్షులు శ్రీ నార్ల తాతారావు అన్నట్టు అస్థవభాత్తు మనకు జలవిద్యుత్ ఏకైక లోపాటు థర్మల్ విద్యుత్ ఉత్పత్తి కూడా వున్నాయి. అందువల్ల జలవిద్యుత్ ఉత్పత్తి దెబ్బతినగానే, వెంటనే థర్మల్ ఉత్పత్తిని ఆరంభపరగలిగాము. ఈ విషయంలో అనేక రాష్ట్రాలకంటె మన రాష్ట్రి ఎక్కువ మెరుగని చెప్పవలసి వుంది.

నిజానికి, మనకున్న సహజవనరులవల్ల మనకు విద్యుత్ కొరత వుండనవసరంలేదు. విద్యుత్ ఉత్పత్తికి కావలసిన బొగ్గు, నీరు మన రాష్ట్రంలో పుష్కలంగా వున్నాయి.

కాని, ఆర్థిక ఇబ్బందులవల్ల, కొంత వరకు లోగడ ప్రభుత్వాధినేతలు ఈ విషయంలో సరియైన శ్రద్ధవహించనందువల్ల అనేక విద్యుదుత్పత్తి పథకాలు అసంపూర్తిగా వుండిపోయాయి. ఇందువల్ల, విద్యుత్ కొరత ఏర్పడడమే కాకుండా, ప్రస్తుతం ఆయా ప్రాజెక్టుల నిర్మాణవ్యయం కూడా చెప్పలేనంతగా పెరిగిపోయింది.

లోయర్ సీలేరు

ఉదాహరణకు, లోయర్ సీలేరు తీసుకుందాము. ఈ ప్రాజెక్టు మాచ్‌ఖండ్ నదిపై నిర్మింపబడుతున్న నాలుగు విద్యుత్ ప్రాజెక్టులలో అతిపెద్ద, ఒక్కొక్కటి నూరు మెగావాట్ల శక్తిగల ఆరు యూనిట్లను నెలకొల్పవచ్చు.

1966 లో ఈ ప్రాజెక్టు నిర్మాణం ప్రారంభమయినప్పుడు దీని వ్యయం 21 కోట్ల రూపాయలని అంచనా. మధ్యలో నిధుల కొరతవల్ల పని కుంటుపడి, తిరిగి ఇటీవల పని చురుకుగా ప్రారంభమైంది.

అయితే, ఈ మధ్యలో నిర్మాణవ్యయం 78 కోట్లకు పెరిగిపోయింది. ఈప్రాజెక్టునే సకాలంలో పూర్తిచేసివుంటే, రాష్ట్రంలో విద్యుత్ కొరత వుండేది కాదు ఈ విషయాన్ని విద్యుత్‌కోర్టు అధ్యక్షులు గుర్తించి, వని చురుకుగాసాగేటట్టు శ్రద్ధవహిస్తున్నారు.

లోయర్ సీలేరు ప్రాజెక్టు నిర్మాణస్థలం విశాఖ, తూర్పుగోదావరి, ఖమ్మం జిల్లాలలో వి సరించి వుంది. పీఠాపురంనుంచి 200 కిలోమీటర్ల దూరాన వుంది. ఈ ప్రాంతం అంతా దట్టమైన అడవులతో, ఎత్తైన కొండలతో నిండివుంది.

దొంకరాయివద్ద డాము నిర్మించి, నీటిని నిల్వ చేస్తారు. తదుపరి ఆ నీటిని రొమ్మిది న్నర మైళ్ళ పొడవుగల కాల్వ ద్వారా పాల్లాడువద్ద నిర్మిస్తున్న పవర్ హౌస్‌కు తరలిస్తారు. ఈ కాల్వ వివరాలే 10 మీటరు లోతు వెడల్పుగల కొండ సొరంగం ద్వారా వెడుతుంది.

ఈ డామ్ నిర్మాణం ఇప్పటికే సగానికి పైగా పూర్తి అయింది. కాల్వ నిర్మాణం, సొరంగ నిర్మాణాలు కూడా పూర్తి అయ్యాయి. కాల్వపై లైనింగ్ చేయడంతో సొరంగంవద్ద "ఫోర్ బే డామ్" పని చురుగా సాగుతోంది.

డామ్ వివరాలు

ఈ ప్రాజెక్టుకు 22 వేల టన్నుల ఉక్కు, రెండు లక్షల పది వేల టన్నుల సిమెంటు కావలసి వుంది. కోటి 20 లక్షల ఘనపు మీటర్ల మట్టిపని జరుగుతున్నది. ఈ డామ్ నిర్మాణంలో రాతి, సిమెంటు దట్టడములు పని ఎది లక్షల ఘనపుమీటర్లు వుంటుంది.

దేశంలోకల్లా పెద్ద జల విద్యుదుత్పత్తి యూనిట్లు, అంటే 100 మెగావాట్ల యూనిట్లను అరుదైన ఈ ప్రాజెక్టులో అమరుస్తున్నారు ఈ ప్రాజెక్టునుంచి పవర్‌హౌస్‌కు నీటిని తీసుకువెళ్ళే కాల్వ మన దేశంలో నిర్మింపబడిన లైనింగు వేసిన కాల్వలన్నిటిలోను పెద్దది. ఈ రిజర్వాయర్ నిర్మాణంవల్ల ఇంతవరకు వృథాగా పోతున్న నీటిని విద్యుదుత్పత్తికి వోర్వడమే కాకుండా భద్రపరచేందుకు అనకట్టద్వారా మరొక 23 లక్షల ఎకరాల సాగుకు దోహదంచేస్తుంది.

ప్రస్తుతం వర్షాకాలం అయినా, ఈ ప్రాజెక్టులో నాలుగువేలమంది కూలీలు, వని చురుకుగాసాగేటట్టు శ్రద్ధవహిస్తున్నారు. రెండు వేలమంది ఎస్. ఎం. అండ్ పి. యు. పి. ఇంజినీరింగ్ కాంట్రాక్టు సంస్థకు చెందిన గెజిటెడ్‌లోనూ యితర ఉద్యోగులు ఇక్కడ పనిచేస్తున్నారు. హడావుడిలోజులలో ఇక్కడ 10 వేల మంది పనిచేస్తారు.

ఎగువ సీలేరు ప్రాజెక్టు నిర్మాణస్థలం విశాఖ, తూర్పుగోదావరి, ఖమ్మం జిల్లాలలో వి సరించి వుంది. పీఠాపురంనుంచి 200 కిలోమీటర్ల దూరాన వుంది. ఈ ప్రాంతం అంతా దట్టమైన అడవులతో, ఎత్తైన కొండలతో నిండివుంది.

దొంకరాయివద్ద డాము నిర్మించి, నీటిని నిల్వ చేస్తారు. తదుపరి ఆ నీటిని రొమ్మిదిన్నర మైళ్ళ పొడవుగల కాల్వ ద్వారా పాల్లాడువద్ద నిర్మిస్తున్న పవర్ హౌస్‌కు తరలిస్తారు. ఈ కాల్వ వివరాలే 10 మీటరు లోతు వెడల్పుగల కొండ సొరంగం ద్వారా వెడుతుంది.

ఈ డామ్ నిర్మాణం ఇప్పటికే సగానికి పైగా పూర్తి అయింది. కాల్వ నిర్మాణం, సొరంగ నిర్మాణాలు కూడా పూర్తి అయ్యాయి. కాల్వపై లైనింగ్ చేయడంతో

శ్రీ
పి. ఎస్.
ప్రకాశరావు

సొరంగంవద్ద "ఫోర్ బే డామ్" పని చురుగా సాగుతోంది.

డామ్ వివరాలు

ఈ ప్రాజెక్టుకు 22 వేల టన్నుల ఉక్కు, రెండు లక్షల పది వేల టన్నుల సిమెంటు కావలసి వుంది. కోటి 20 లక్షల ఘనపు మీటర్ల మట్టిపని జరుగుతున్నది. ఈ డామ్ నిర్మాణంలో రాతి, సిమెంటు దట్టడములు పని ఎది లక్షల ఘనపుమీటర్లు వుంటుంది.

దేశంలోకల్లా పెద్ద జల విద్యుదుత్పత్తి యూనిట్లు, అంటే 100 మెగావాట్ల యూనిట్లను అరుదైన ఈ ప్రాజెక్టులో అమరుస్తున్నారు ఈ ప్రాజెక్టునుంచి పవర్‌హౌస్‌కు నీటిని తీసుకువెళ్ళే కాల్వ మన దేశంలో నిర్మింపబడిన లైనింగు వేసిన కాల్వలన్నిటిలోను పెద్దది. ఈ రిజర్వాయర్ నిర్మాణంవల్ల ఇంతవరకు వృథాగా పోతున్న నీటిని విద్యుదుత్పత్తికి వోర్వడమే కాకుండా భద్రపరచేందుకు అనకట్టద్వారా మరొక 23 లక్షల ఎకరాల సాగుకు దోహదంచేస్తుంది.

ప్రస్తుతం వర్షాకాలం అయినా, ఈ ప్రాజెక్టులో నాలుగువేలమంది కూలీలు, వని చురుకుగాసాగేటట్టు శ్రద్ధవహిస్తున్నారు.

ఎగువ సీలేరు

దిగువ సీలేరుకు ఎగువ అప్పర్ సీలేరు ప్రాజెక్టు నిర్మించబడిపుంది ఇది విశాఖజిల్లా చింతపల్లి ఏజన్సీలో దట్టమైన అడవులు, కొండల మధ్య వుంది ఒరిస్సా రాష్ట్రంలో నిర్మింపబడిన హిరమండల్ రిజర్వాయర్‌నుంచి అప్పర్ సీలేరు ప్రాజెక్టుకు నీటి సరఫరా జరుగుతున్నది.

24 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మింపబడిన ఒలిమెల రిజర్వాయర్‌లో ఖర్చును ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా రాష్ట్రాలు భరిస్తున్నాయి. నీటిని చెరి సగంగా వాడుకునేందుకు ఉభయ రాష్ట్ర ప్రభుత్వాలు అంగీకరించాయి ఒరిస్సా రాష్ట్ర ప్రభుత్వం ఒలిమెలవద్ద 4.80 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తిచేసే కేంద్రాన్ని నిర్మించాయి.

కాని, 40 మెగావాట్ల విద్యుత్ కేంద్రాన్ని నిర్మించుటనే అవకాశం వున్నందున ప్రకారం మనడవుతున్నా, దాన్ని మన ప్రభుత్వం వినియోగించుకొనలేదు. ప్రస్తుతానికి ఒలిమెల ప్రాజెక్టు నీటిని మాత్రం మన రాష్ట్రం ఎగువ సీలేరు ప్రాజెక్టుపు వినియోగిస్తోంది.

ఎగువ సీలేరులో ఒక్కొక్కటి 60 మెగావాట్ల శక్తిగల నాలుగు యూనిట్లను నెలకొల్పాలని మన ప్రభుత్వం ఉద్దేశించింది. అందులో ఒకటి 1967 అక్టోబరులోను, రెండవది 1968 మార్చిలోను ఉత్పత్తి ప్రారంభించాయి. మిగతా రెండు యూనిట్లను అమర్చడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి.

ఈ ప్రాజెక్టు మీద 18.5 కోట్ల రూపాయలు వ్యయం కాగా ఆ ధనం విద్యుత్ అమ్మకం వల్ల బోర్డుకు మొదటి ఏడు సంవత్సరాలలోనే తిరిగి రాబట్టుకోగలిగారు.

ఒలిమెలనుంచి వచ్చిన నీటిని నిల్వచేసుకొనడానికి 2.000 అడుగుల ఆనకట్టను నిర్మించారు. ఇక్కడనుంచి నీటిని రెగ్యులేటర్‌ద్వారా ఒక కాల్వలోకి వదులుతారు తర్వాత ఈ నీటిని "ఇన్ టాక్" రెగ్యులేటర్ ద్వారా "ఫోర్ బే" రిజర్వాయర్‌కు తీసుకువెళతారు

దానికోసం నిర్మించిన కాల్వ 800 అడుగుల పొడవున, 198 అడుగుల వెడల్పున పూర్తి సిమెంటు కాంక్రీట్ లైనింగ్ కలిగి వుంది. "ఫోర్ బే" డామునుంచి ఎక్కువ పద్ధతిలో ఈ నీటిని 'ఇన్ టాక్' డామువద్దకు "ప్లామ్ ఛానల్" ద్వారా తీసుకు వెళతారు. ఈ కాల్వ పొడవు 1400 వందల అడుగులు "ఇంటెక్" డామునుంచి నీటిని పెద్ద గొట్టాల ద్వారా పవర్‌హౌస్‌లోనికి వదులుతారు. ఈ పవర్‌హౌస్ నిర్మాణానికి కొండరాయిని లోతుగా తొలవవలసి వచ్చింది

ఇక్కడ అమర్చిన యంత్రాలను స్విట్జర్‌లాండ్ నుంచి దిగుమతి చేసుకొన్నారు. ప్రస్తుతం అమర్చబడుతున్న మిగిలిన రెండు జనరేటర్లు మన దేశంలోనే తయారు చేస్తున్నారు.

(సశేషం)

భద్రతా దళాలచే ముగ్గురు నాగ విద్రోహుల పట్టివేత

కోహిమా, అక్టోబర్ 18 — ఎగువ దళాలు నిన్న నాగాలాండ్‌లోని కర్లోలి ప్రాంతమైన మెకోకోచుంగ్ జిల్లాకు చెందిన చుచుయింలాంగ్ ప్రాంతంలో ముగ్గురు సభ్యులగల నాగవిద్రోహుల ఒకటాను పట్టుకున్నాయి చుచుయింలాంగ్‌లో కర్ఫ్యూ అమలులో వుంది.

పట్టుబడిన ముగ్గురు, నిషేధంలో వున్న నాగా ఫెడరల్ ఆర్మీకి చెందినవారు. సాల్టలన్ సిపాయ్. వారిని విచారించగా చైనా వద్ద 60 మంది అజ్ఞాత నాగవిద్రోహులకు తాము నాయకత్వం వహిస్తున్నట్టు ఒప్పుకున్నారు

ఇంతేకాదు వున్నటువంటి ఒకరాలు ఇంకా నాలుగు స్థావరాలు తెలుపుతున్నది. వారు చైనా వైపు వెళుతున్నట్టు. వారిలో కొందరు ఇంకా మన సరిహద్దులలోనే మిగిలివారు అంతర్జాతీయ సరిహద్దులు ఆవలకు చేరుకున్నట్టు కూడా తెలుస్తున్నది

తాము చైనాకు, ఇండియాకు కూడా వ్యతిరేకులమేనని ఆస్ట్రేయినివారు అన్నట్టు తెలుస్తున్నది. అయుధాలు, శిక్షణకోసం చైనా వెళుతున్న పలువురు అజ్ఞాత నాగాలలో తాము కొందరమని వారు అన్నారు

ఒరిస్సాలో భారతీయ లోక్‌దళ్ ప్రదర్శనలు

అధిక ధరలకు నిరసనగా

భువనేశ్వర్, అక్టోబర్ 18— ఆహార కొరత, అధిక ధరలు, అసమర్థపుపాలన, లంచగొండితనానికి నిరసనగా భారతీయ లోక్‌దళ్ నిన్న ప్రదర్శనలు, సభలు ప్రాంతంగా నిర్వహించింది

భారతీయ లోక్‌దళ్ పిలుపుకు ప్రజల నుంచి తగిన ప్రోత్సాహం లభించలేదని ముఖ్యమంత్రి శ్రీమతి నందినీ సత్పతి నిన్న సాయంత్రం ఎత్రికలవారితో అన్నారు

అయితే ప్రదర్శనలు, సభలు ప్రతి చోట విజయవంతంగా, ప్రోత్సాహకరంగా జరిగాయని బి.ఎల్.డి. రాష్ట్ర శాఖ అధ్యక్షుడు శ్రీ నీలమణి రౌత్రాయ్ చెప్పారు.

మద్రాసు సినిమా లేఖ

మద్రాసు స్టూడియోలలో రోజుకు ఒక షిఫ్ట్

ఫుజి మాడపీ కంబైన్స్ "దారదాబు" చిత్రానికి రీషికా ర్డింగ్ మిక్సింగు పూర్తి అయినాయి. సెన్సారు కూడా జరిగింది. "ఈ నెల 31న విడుదల చేస్తున్నాము!" అన్నారు నిర్మాతలలో ఒకరయిన శ్రీ జి. రాజేంద్ర ప్రసాద్. ఈ చిత్రంలోని అప్డేడోర్స్, రెండు పాటలు, కొన్ని ముఖ్య సన్నివేశాలు ఫిల్మ్ లాగ్రా, ఫతేపూర్ సిక్రీ, జయపూర్‌లో చిత్రీకరించారు. దర్శకుడు రాతినేని రామారావు. కాదమహల్-అక్కినేని లాజికల్ డిపార్ట్‌మెంటుకు సంబంధించినది గనుక అక్కడ షూట్ చేసిన పాటను వారికి చూపించి వారి సర్టిఫికెట్‌ను కూడా తీసుకున్నారు నిర్మాతలు శ్రీ అక్కినేని నాగేశ్వరరావు విచిత్ర జేషారణ ఈ చిత్రంలో ఒక విశేషమైన అంశంగా భావించబడుతున్నది.

మూర్చికి వాయిదా

"మా చిత్రం షూటింగ్ మూర్చికి వాయిదా వేశాము!" అన్నారు జమున మధుసూదన్ ఆర్ట్ పిక్చర్స్ "పరివర్తన" నెట్‌లో తాను దర్శకత్వం వహిస్తున్న 'డాక్టర్ అరుణ' చిత్రం గురించి ముచ్చటిస్తూ.

కారణమేమిటని ప్రశ్నించినపుడు "నేను నటిస్తున్న అయిదారు చిత్రాలు షేడింగ్ స్టేజ్‌లో వున్నాయి" అని పూర్తికాకుండా మొదలుపెడితే "ఏన సొంతచిత్రం కోసం కాష్టల్స్ యివ్వటంలేదు" అనే ఫీలింగ్ నా నిర్మాతలకు కలుగకూడదనే అభిప్రాయంతోనే ఇలా వాయిదా చెయ్యటం జరిగింది అన్నారామె.

పూర్తికావలసిన ఆ అయిదారు చిత్రాలు ఇవి: రతి, పరివర్తన, దారతి, వసంత-గిరిజ, దాలనాగమ్మ, యోధాకృష్ణ. ప్రస్తుతం ఆమె అనిల్ ఆర్ట్స్ వారి కొత్త పద్దచిత్రంలో యిన్ టి.ఆర్. పక్కన నాయికగా నటిస్తున్నారు.

"దేవదాసు" నిర్మాణం పూర్తి

కృష్ణ సమర్పించే శ్రీ విజయకృష్ణ మూవీస్ సినిమా స్కోప్ వర్ణచిత్రం 'దేవదాసు' నిర్మాణం పూర్తయింది. విజయా గార్డన్స్‌లో రీరికార్డింగ్ జరుపుకుంటున్నది. డిసెంబరు మొదటి వారంలో విడుదల కావచ్చు.

రోజుకు ఒక షిఫ్ట్

వీరిదు ఎంప్లాయీస్ ఫెడరేషన్ వారి నిర్ణయంవల్ల స్టూడియో అధినేతలు రోజుకు తమ స్టూడియోలలో ఒక షిఫ్ట్ అనుమతిస్తున్నారు. అది ఉదయం తొమ్మిది గంటల నుంచి సాయంత్రం ఆరు వరకు. అంటే ఇదివరకు నాలుగు నెలలలో పూర్తి అయ్యే చిత్రం ఇపుడు ఎనిమిది నెలలకు పూర్తి అవుతుందన్నమాట!

తమకు ఈ సింగిల్ షిఫ్టు విధానంవల్ల ఆదాయం ఎడిపోయిందని. కాస్టుటకి 50 శాతం అదనంగా యివ్వాలని సినీ మ్యూజిషియన్స్ ఒక ప్రతిపాదన చేశారు. అందుకు దక్షిణ భారత తులనచిత్ర వాణిజ్య మండలి అర్థంతరం తెలిపింది. అలా యిచ్చేందుకు వీల్లేదని నిర్మాతలకు ఒక విజ్ఞప్తి చేసింది. నిర్మాతలు కూడా ఇందుకు సుముఖంగా లేరు మరి మ్యూజిషియన్స్ ఏమన్నారో ఏమోగాని తమ ప్రతిపాదనను ఉపసంహరించుకుని మామూలుగా పనిచేస్తున్నారు.

"స్వతంత్రం వచ్చింది"

నటుడు డాక్టర్ ఎమ్. ప్రభాకరరెడ్డి "స్వతంత్రం వచ్చింది" అనే చిత్రాన్ని తెలుగు మూవీస్ పతాకంలో నిర్మిస్తున్నారు. ఈ చిత్రం షూటింగు షెడ్యూలు అక్టోబరు 17 నుంచి 30 వరకు రాజధాని నగరం హైదరాబాద్‌లోని శ్రీ సారథీ స్టూడియోస్‌లో జరుగుతున్నది. కృష్ణంరాజు, గుమ్మడి, నాగభూషణం, పద్మనాభం, ప్రభాకరరెడ్డి, రాజబాబు, రావు గోపాలరావు, అల్లు రామలింగయ్య, త్యాగరాజు, జానకి, ప్రభ, శుభ, శ్రీ విజయ, అపర్ణ కొత్త జంట జయప్రద, రవికాంత్ ముఖ్యపాత్రధారులు.

లక్ష్మీదీపక్ దర్శకత్వంలో నిర్మించబడుతున్న ఈ చిత్ర నిర్మాణం పూర్తిగా ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతుంది. డిసెంబర్ 25 నాటికి పూర్తికాగలదని ప్రభాకరరెడ్డి చెప్పారు

కాశ్మీర్‌లో తిరిగి "చీకటి వెలుగులు"

రంజిత్ మూవీస్ యూనిట్ ఈ నెల 15న తిరిగి కాశ్మీర్‌కి బయలుదేరి వెళ్ళింది. ఈ యూనిట్ కాశ్మీర్ వెళ్ళడం ఇది రెండవసారి. ముఖ్య నటీనటులు కృష్ణ, వాణిశ్రీ, పద్మప్రియ ఈ అవుట్‌డోర్ షెడ్యూల్‌లో పాల్గొంటారు వారిపై మూడుపాటలు, నాలుగు ముఖ్య సన్నివేశాలు చిత్రీకరిస్తారు

దాదాపు ఎడిరోజులపాటు జరిగే ఈ షెడ్యూల్‌లో పాల్గొనేందుకు పెద్దారితోపాటు దర్శకుడు శ్రీ కె. ఎస్. ప్రకాశరావు, నిర్మాత రంజిత్ కుమార్, కెమెరామన్ వి. ఎస్ ఆర్ స్వామి, తదితర సాంకేతిక సిబ్బందులు కూడా వెళ్ళారు.

చిత్రాలు — విడుదలలు

25 "నిప్పులాంటి మనిషి", 31 "దారదాబు", నవంబరు 6న "సత్యానికి సంకెళ్ళు" విడుదల కాగలవని ఆయా చిత్రాల నిర్మాతలు ప్రకటించారు.

— మోహన్‌కుమార్.

"ప్రధానిని పదవినుంచి తొలగించడమే ధ్యేయం"

సర్వోదయనాయకుడు శ్రీజయప్రకాశ్ ఉద్ఘాటన

హజారీబాగ్, అక్టోబరు 18—ప్రధాని శ్రీమతి గాంధిని పదవినుంచి తొలగించడం కూడా తమ ఉద్యమం లక్ష్యమని సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ మొన్న ఇక్కడ స్పష్టం చేశారు అమెలంద గొందిలనాన్ని ప్రోత్సహిస్తున్నట్టు ఆయన ఆరోపించారు.

శ్రీ నారాయణ్ ఇక్కడ బహిరంగ సభలో మాట్లాడుతూ, శ్రీ నెహ్రూ, శ్రీ కె. డి. మాలవీయను తొలగించగా శ్రీమతి గాంధి ఆయనను తిరిగి మంత్రివర్గంలో చేర్చుకున్నారని విమర్శించారు.

శ్రీమతి గాంధి ప్రతీకార ధోరణితో నియంతృత్వంగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు

గుజరాత్ కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ ఎన్నికలో స్వేచ్ఛకావాలని కోరినందుకు రాష్ట్ర అసెంబ్లీని బలవంతగా రద్దుచేసి, ముఖ్యమంత్రి శ్రీ చిమన్‌భాయ్ పటేల్‌ను తొలగించారని శ్రీ నారాయణ్ ఉదహరించారు.

కొద్దిమంది కాంగ్రెస్ నాయకులు మాత్రమే శ్రీమతి గాంధి నిరంకుశ ధోరణిని ఎదిరించగలరని, తనను వ్యతిరేకించే వారిపై తగిన సమయంలో ప్రతీకారం తీసుకోకుండా ఆమె వదిలిపోదని శ్రీ జయప్రకాశ్ అన్నారు

పాట్నాలో 200 మంది నిరాహారదీక్ష

పాట్నా, అక్టోబరు 18—రిక్షా కార్మికులతోసహా 200 మంది నిన్న ఇక్కడ అసెంబ్లీ గేటుముందు అసెంబ్లీరద్దుకోరుతూ నిరాహారదీక్ష జరిపారు. నిన్నటి దీక్షలో పాల్గొన్నవారిలో బీహార్ సంస్థా కాంగ్రెస్ పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ సత్యేంద్రనారాయణసిన్హా కూడా వున్నారు.

పోటీ ప్రభుత్వం

న్యూఢిల్లీ, అక్టోబరు 18 — బీహార్ మంత్రివర్గం తొలగింపు, అసెంబ్లీ రద్దు కోర్కెలవల్ల కేంద్రప్రభుత్వం జరంకుశ ధోరణితో వున్నందువల్ల పోటీ ప్రభుత్వం ఏర్పాటు మినహా మార్గాంతరంలేదని బీహార్ సర్వోదయ మండల్ అధ్యక్షుడు శ్రీ త్రిపురారి శరణ్ నిన్న ఉద్ఘాటించారు.

ఈ రెండు కోర్కెలు అంగీకరిస్తే ఉద్యమ నాయకులు, ప్రభుత్వంమధ్య చర్చలకు ఇంకా అవకాశం వుందని ఆయన అన్నారు.

అసెంబ్లీ సమావేశం

కోరుతూ సి. పి. ఐ. ప్రకటన

పాట్నా, అక్టోబరు 18 — బీహార్ లెజిస్లేచర్ అక్కడం సమావేశపరిచాలని కోరుతూ సి పి ఐ. ఇతర పార్టీల సహకారంతో సంతకాలు 11 న ప్రదర్శన జరుపుతున్నది.

శ్రీ పి. పి. మండల్ నాయకత్వాన గిల్ హెచ్.ఎస్.పి. లాంగుబాబుపట్టం, శ్రీ బేగుసరాయ్ కాంగ్రెసు నాయకత్వాన గిల్ ఆర్పాంచ్ పార్టీ కూడా ఈ ప్రదర్శనలో పాల్గొనవున్నాయి.

శ్రీ జయప్రకాశ్ ఉద్యమానికి సి. పి. ఐ. ప్రతిఘటన

కలకత్తా, అక్టోబరు 18— బీహార్ అసెంబ్లీ రద్దు కోరుతూ శ్రీ జయప్రకాశ్ నారాయణ్ నిర్వహిస్తున్న ఉద్యమాన్ని ప్రతిఘటించాలని సి. పి. ఐ. ధృఢ నిర్ణయంతో వున్నట్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ చండ్ర రాజేశ్వరరావు నిన్న ఇక్కడ స్పష్టం చేశారు.

శ్రీ నారాయణ్‌కు శ్రీ ఎస్. డి. శర్మ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, అక్టోబర్ 18—శ్రీ జయప్రకాశ్ నారాయణ్ నిజమైన గాంధేయవాదిగా ప్రవర్తించాలని, "అస్పష్టమైన, ప్రమోజనంలేని" బీహార్ తరహా ఉద్యమాన్ని నిర్వహించడానికి బదులుగా, లంచగొండుల గురించి వివరాలు తెలపాలని కేంద్ర కమ్యూనికేషన్ల మంత్రి శ్రీ ఎస్. డి. శర్మ విజ్ఞప్తిచేశారు.

సీతాపూర్ వనస్పతి ఫ్యాక్టరీ కుంభకోణం

పది కోట్ల రూపాయలమేరకు అక్రమ లావాదేవీలు

లక్నో, అక్టోబరు 18 — సీతాపూర్‌కు చెందిన ఒక వనస్పతి, నెయ్యి ఫ్యాక్టరీలో నిన్న 24 గంటలనేవు జరిగిన సోదాలో ఆ ఫ్యాక్టరీ పదికోట్ల రూపాయలమేరకు అక్రమలావాదేవీలు జరిపినట్టు వెల్లడైందని అమ్మకంపన్నుశాఖ అధికారి తెలియచేశారు.

అమ్మకం పన్ను శాఖకు చెందిన ప్రత్యేక దర్యాప్తు విభాగం అధికారులు మొన్న సాయంత్రం నుంచి నిన్న ఉదయం వరకు ఫ్యాక్టరీని సోదా చేశారు.

ఈ దాడివల్ల రాష్ట్ర ప్రభుత్వానికి కోటి రూపాయలవరకు పన్ను బకాయిలు లభించగలవని అధికార ప్రతినిధి ఒకరు చెప్పారు.

ఇద్దరు పింప్రీ ఫ్యాక్టరీ అధికారుల బర్తరఫ్

పూనా, అక్టోబర్ 18—ఇక్కడికి సమీపాన పింప్రీలో ప్రభుత్వ యాజమాన్యానగల హిందూస్థాన్ యాంటీబయోటిక్స్ ఫ్యాక్టరీకి చెందిన ఇద్దరు పై అధికారులను ఎట్టి కారణాలు చెప్పకుండానే బర్తరఫ్‌చేసినట్టు ఆఫీసర్ల అసోసియేషన్‌ద్వారా తెలియవచ్చింది.

ఈ ఇద్దరిలో ఒక

కుసుమ్ హరనాథ్ జాండిస్ క్యూర్

అన్నిరకముల కామెర్లకు (ప్రసరికలకు)

5 రోజులలో పూర్తినివారణ రూ 25/- మాత్రమే

వయస్సు వివరములతో అడిపిన్నుపంపండి

వైద్యమార్తాండ

గ్రంథేరఘురామగుప్త. అమరజ్యోతిప్రొడక్ట్స్

మార్కాపురం. ప్రకాశంజిల్లా

ఫోన్ 17 పోస్టుబాక్స్ నం 26 టెలిగ్రామ్స్ "లిపిన్"

రజతోత్సవ సంవత్సరం

హైకో ఫ్యాబ్రిక్స్

దసరా పండుగ సందర్భమున

10% తేది 19-10-74 నుండి 24-10-74 వరకు

(తి. 20-10-74 ఆదివారం మినహాయించి)

ప్రత్యేక రిబేటు

మా అన్ని హైకో ఫ్యాబ్రిక్స్ విక్రయశాలలలో ఇవ్వబడుచున్నది.

స్వర్ణావకాశము త్వరపడండి.

2-4-437 రాంగోపాల్ పేట, సికింద్రాబాద్—8/81. స్టేషన్ రోడ్. వరంగల్‌లో ప్రత్యేక తగ్గింపు కౌంటర్లలో 20% నుండి 50% ధర తగ్గింపుతోపాటు 10% రిబేటుకూడా ఇవ్వబడును.

జాయింట్ రిజిస్ట్రార్/పర్సన్ ఇన్‌చార్జి.

హైద్రాబాదు కేంద్ర చేనేత సహకార సంఘం లిమిటెడ్

నారాయణగూడ. హైద్రాబాదు—29. ఆం.ప్ర.



వైద్య నిపుణుల రాక!

చర్మ వ్యాధులు, ఆస్త్మా, నరముల బలహీనత నిపుణులు

మా ప్రధాన సిద్ధవైద్యులు డాక్టర్ ఆర్.వి. రాజన్ గారు (ఆర్.ఎం.పి. (ఇండి) ఎస్.ఎం.పి.) క్రింది కేంద్రములకు ప్రతినెల వస్తున్నారు. తామర, బొల్లి, తెల్లమచ్చ, మేహమచ్చలు, నవమేహం, ఆస్త్మా, దగ్గు, రొమ్ముకాసం, నరముల బలహీనత, ధాతు బలహీనత, జీవిత సుఖం లేనివారు వెంటనే మా వైద్యుని సంప్రదించి మందులు పుచ్చుకొనండి.

సంప్రదించే వేళలు: ఉ॥ 8-00 నుండి 12-00, సా॥ 2-00 నుండి 4-00 వరకు
సంప్రదింపునకు ఫీజు : రు. 3-00.

19 & 20	హైద్రాబాద్—తాజ్ మహల్ హోటల్, అబిడ్ రోడ్.
21	రాజమండ్రి—శాంతి నివాస్ హోటల్, మెయిన్ రోడ్.
22	తాడేపల్లిగూడెం—శాంతినివాస్ హోటల్, రైల్వేస్టేషన్ ఎదురుగా
23	విజయవాడ—మోడరన్ కేఫ్, సాయిరాంగం చౌక్.
24	గుంటూరు—ఉడిపి శ్రీకృష్ణ భవన్, స్టేషన్ రోడ్.
25	ఒంగోలు — హోటల్ అలీబాబా, మెయిన్ రోడ్.
26	నెల్లూరు — శ్రీ కోమల లాడ్జ్, బి. జి. బీచ్.
27	తిరుపతి — హోటల్ ఫీనిక్స్, రైల్వే స్టేషన్ దగ్గర.

KARTHIKEYA VAIDYASALAI, PALANI-624601. Tamil Nadu.

ఆంధ్రజ్యోతి నచిత్ర వారపత్రిక చదవండి.

తెలుగు సంస్కృతిని తెలిపే 70 పుస్తకాల ప్రచురణ

మహాసభల సందర్భంగా

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 18—ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా తెలుగు భాష, సాహిత్యం, చరిత్ర, సంస్కృతిని తెలిపే 70 పుస్తకాలను ప్రచురించడానికి అరు లక్షల రూపాయలు కేటాయించడానికి నిశ్చయించుకున్నారు.

ఒక్కొక్క పుస్తకం 50 పుటలనుంచి 100పుటల వరకు వుంటుందని, లాభనష్టాలు లేనివిధంగా ధర నిర్ణయించడం జరుగుతుందని మహాసభల ప్రధాన కార్యదర్శి డాక్టర్ పి. ఎస్. ఆర్. అప్పారావు నేడు పాత్రికేయులకు తెలియజేశారు.

శాతవాహనుల కాలంనుంచి ఇప్పటి వరకు జరిగిన తెలుగువారి అభివృద్ధిని తెలిపే విధంగా ఒక మ్యూజియంను శాశ్వత ప్రాతిపదికపై హైదరాబాద్‌లో నెలకొల్పడానికి నిశ్చయించుకున్నారు.

తెలుగు భాషకు, తెలుగు సంస్కృతికి దోహదంచేసిన మహామహుల పేరిట వారి వారి జన్మస్థలాల జిల్లా కేంద్రాలలో సంస్మరణ మందిరాలు నిర్మించే అవకాశం వున్నదన్నారు.

విదేశాలనుంచి సుమారు 200 మంది, దేశం నలుమూలలనుంచి వేయిమంది ప్రతినిధులను ఆహ్వానించడం జరుగుతుందని, తెలుగు అధ్యయనంచేసిన విదేశీ పండితులు కూడా ప్రతినిధులలో పుంటారని ఆయన తెలియజేశారు.

ఈ సందర్భంగా ఒక విశేష సంచికను ప్రచురించడం జరుగుతుంది. విదేశాలలో తెలుగువారు, ఇతర రాష్ట్రాలలో తెలుగువారు, రాష్ట్రంలో తెలుగువారు అన్న మూడు విభాగాలపై పంచ వ్యాసాలను ప్రత్యేకంగా ప్రచురించడం జరుగుతుందని డాక్టర్ అప్పారావు తెలియజేశారు.

డాక్టరీ ఖొరానాకు పంజాబీ యూనివర్శిటీ డాక్టరేట్

న్యూఢిల్లీలో జరగనున్న ఉత్సవంలో బహూకరణ

న్యూఢిల్లీ, అక్టోబర్ 18—భారతదేశంలో జన్మించి, అమెరికాలో స్థిరపడి నోబెల్ బహుమతి అందుకున్న ప్రఖ్యాత శాస్త్రవేత్త డాక్టర్ హరగోవింద్ ఖొరానాకు అక్టోబర్ 22 న ఇక్కడ జరగనున్న ఒక ప్రత్యేక ఉత్సవంలో పంజాబీ యూనివర్శిటీ డాక్టర్ ఆఫ్ సైన్స్ పట్టాన్ని బహూకరించనున్నది.

పంజాబు గవర్నర్, పంజాబీ యూనివర్శిటీ ఛాన్సలర్ అయిన శ్రీ ఎం. ఎం. చౌధురి ఈ ఉత్సవానికి అధ్యక్షతవహిస్తారు. పంజాబు ముఖ్యమంత్రి శ్రీ జైల్ సింగ్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొంటారు.

అక్టోబర్ 20 న ఇక్కడ ప్రారంభం కానున్న అంతర్జాతీయ శాస్త్రవేత్తల సమావేశంలో ప్రత్యేక ప్రసంగం చేయడానికి డాక్టర్ ఖొరానా ఇండియాకు వస్తున్నారు. రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ ఈ సమావేశాన్ని ప్రారంభిస్తారు.

విద్యుత్ ఉత్పత్తి పెంపుకు దీర్ఘకాలిక విధానం

—కేంద్ర ఉపమంత్రి వెల్లడి

పాట్నా, అక్టోబరు 18 — దేశంలోని విద్యుత్ కొరతదృష్ట్యా విద్యుచ్ఛక్తిఉత్పత్తి పరిశ్రమను పునర్నిర్మాణం చేయాలని దీర్ఘకాల విద్యుత్ విధానాన్ని రూపొందించాలని కేంద్రం ఆలోచిస్తున్నట్లు ఎనర్జీశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ సిద్ధేశ్వర ప్రసాద్ ఇక్కడ చెప్పారు.

విన్న యు.ఎన్.ఐ విలేకరితో మాట్లాడుతూ, ప్రపంచ వ్యాప్తంగావున్న పెట్రోలు సంక్షోభం దృష్ట్యా, దేశంలో విద్యుత్ కొరత దృష్ట్యా, కొత్త ఎనర్జీ విధానం అవసరమైందని ఆయన అన్నారు. దీర్ఘకాల విధానం రూపొందించడానికి, సాంకేతిక పరిశీలనకు సంవత్సరం లోపల కేంద్ర విద్యుత్ కమిషన్ స్థానంలో కేంద్ర ఎలక్ట్రిసిటీ అథారిటీ ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలియజేశారు.

కొత్తగా ఏర్పాటుచేసిన ఎనర్జీశాఖ, విద్యుచ్ఛక్తి సమర్థంగా వంపిణీ చేయడానికి విద్యుత్ ఉత్పత్తిని, వంపకాన్ని మెరుగుపరచమని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలను అదేశించినట్లు ఆయన చెప్పారు.

తనకు కావలసిన పెట్రోలు అవసరాలలో కనీసం 60 శాతం దిగుమతులపై భారత దేశం ఆధారపడుతున్నదని శ్రీ ప్రసాద్ చెప్పారు. దాని వాటి ధరలు పెరుగుతూ వుండడం, సంక్షోభం మరింత తీవ్రం కావడం దృష్ట్యా, దేశపు అవసరాలను జలవిద్యుత్, బొగ్గు వనరుల ద్వారా తీర్చుకోవాలని ఆయన అన్నారు.

సాధారణ వినియోగానికి అణువిద్యుత్ విషయం ప్రస్తావించి, ప్రపంచంలోని ఏ దేశమూ కూడా ప్రస్తుతం తమ అవసరాలలో మూడుశాతంకంటే ఎక్కువ అణు విద్యుత్ ద్వారా తీర్చుకోలేక పోతున్నదని శ్రీ ప్రసాద్ వివరించారు.

దేశ అవసరాలు తీర్చడానికి దాదాపు 5000 మెగావాట్ల విద్యుత్ కొరత వుందని, దేశంలోని ప్రస్తుత ఉత్పత్తిశక్తిని పెరుగుపరచడానికి ప్రయత్నాలు చేయడం జరుగుతుందని ఆయన చెప్పారు.

దాదాపు 80 శాతం విద్యుచ్ఛక్తి ఉత్పత్తికి థర్మల్ కేంద్రాలపై ఆధారపడడం జరుగుతుందని, దేశంలో బొగ్గు ఉత్పత్తి ఎక్కువ చేయడానికి చర్యలు పరిశీలనలో వున్నాయని ఆయన చెప్పారు. ప్రస్తుతం 7.8 కోట్ల టన్నులున్న బొగ్గు ఉత్పత్తిని కనీసం సంవత్సరానికి 13.5 కోట్ల టన్నులకు పెంచాలని లక్ష్యంగా నిర్ణయించారు. పెట్రోలు సంక్షోభం కొనసాగినట్లయితే, అవసరాలు తీర్చడానికి బొగ్గు ఉత్పత్తి 100 లక్షల టన్నులు అదనంగా పెంచవలసి వుంటుందని శ్రీ ప్రసాద్ తెలియజేశారు.

బొగ్గునుంచి పెట్రోలు ఉత్పత్తిచేసే ప్రతిపాదనల గురించి అడిగిన ప్రశ్నకు ప్రస్తుత పెట్రోలు సంక్షోభాన్ని ఎదుర్కొనడానికి, బొగ్గునుంచి పెట్రోలు ఉత్పత్తి చాలా వ్యయంతో కూడుకున్నదని మంత్రి చెప్పారు.

ఇండో - నిప్పన్ బేరింగ్ ఫ్యాక్టరీ విస్తరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 18—హైదరాబాద్ నగరంలో ప్రభుత్వ నిర్వహణలో వున్న సంస్థ ఇండో నిప్పన్ ప్రెసిషన్ బేరింగ్ ఉత్పత్తి కర్మాగారాన్ని, వచ్చే సంవత్సరాంతంలో విస్తరించేందుకు ఏర్పాట్లు జరిగాయి.

నాలుగు సంవత్సరాల క్రితం ఉత్పత్తి ప్రారంభించిన ఈ కర్మాగారం, ప్రస్తుతం 10.8 లక్షల యూనిట్ల విడిభాగాలు, బాల్ బేరింగులు, టాపర్ రోల్ బేరింగులు, సిలిండ్రికల్ రోల్ బేరింగులను ఉత్పత్తి చేస్తున్నది. విస్తరణ జరిగిన తరువాత వీటి భాగాల ఉత్పత్తి 26.1 లక్షల యూనిట్లకు చేరుకుంటుంది.

ఈనెల 19 వ తేదీన నాలుగవ వార్షికోత్సవాలు జరుపుకుంటున్న ఈ కర్మాగారానికి సంవత్సరానికి 26.78 లక్షల యూనిట్ల విడిభాగాలు ఉత్పత్తిచేసేందుకు లైసెన్సు వుంది.

ఈ సందర్భంగా నేడు నగరంలోని పాత్రికేయుల బృందం హోటల్‌లో వున్న ఈ కర్మాగారాన్ని సందర్శించి విడిభాగాలు ఉత్పత్తిఅయే విధానాన్ని పరిశీలించడం జరిగింది.

జపాన్‌లోని కోయూసీకో లిమిటెడ్ సహకారంతో ఉత్పత్తి అవుతున్న ఈ విడిభాగాలు—దేశావసరాలలో మూడవ వంతు మాత్రమే తీర్చడం జరుగుతున్నది.

సంస్థ చైర్మన్ శ్రీ యస్. ఆర్. రామమూర్తి, హౌసింగ్ డైరక్టర్ బ్రిగేడియర్ సి. యల్. శేషగిరిరావు, సంస్థ దినదినాభివృద్ధిచెందుతున్నదని యాజమాన్య వర్గానికి కార్మికులకు సత్సంబంధాలు వున్నాయని తెలియజేశారు.

ఇక్కడ ఉత్పత్తి అయే విడిభాగాలు రక్షణ శాఖ రవాణా వాహనాలకు, భారీ వాహనాలకు, స్కూటర్లకు విరివిగా ఉపయోగిస్తున్నట్లు తెలియజేశారు.

కర్మాగారంలో ఉత్పత్తి ప్రారంభించిన మొదటి రెండు సంవత్సరాలలో 39 లక్షల రూపాయలు నష్టం వచ్చింది. మూడవ సంవత్సరంలో 303 66 లక్షల రూపాయల అమ్మకాలలో లక్షల నికర లాభం వచ్చిందని శ్రీ రామమూర్తి తెలియజేస్తూ ఈ సంవత్సరం అమ్మకాల విలువ 450 లక్షల రూపాయలు వుండడంవల్ల మంచి లాభం వచ్చే అవకాశం వుందని తెలియజేశారు.

విస్తరణకు అవసరమైన యంత్రపరికరాలు జపాన్‌నుంచి వారం రోజుల క్రితమే భారతదేశానికి చేరాయని ఈ మాసాంతంలో ఇక్కడికి రవాణా చేయించి వచ్చే సంవత్సరం ఆరంభంనుంచి ఉత్పత్తి ప్రారంభించగలమని వారు తెలియజేశారు.

విద్యార్థినిపై విద్యార్థి దౌర్జన్యం

అధ్యాపక మహిళా సంఘం అధ్యక్షురాలి ఆరోపణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 18—ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆవరణలో ఒక యువతిని ఒక యువకుడు అవమానించాడని అధ్యాపక మహిళా సంఘం అధ్యక్షురాలు మహారి శె లలిత నిన్న ఒక ప్రకటనలో ఆరోపించారు.

ఎం.ఎ. తరగతి విద్యార్థిని మొన్న తమ అధ్యక్షురాలి ఆవరణలో తోటి విద్యార్థులతో మాట్లాడుతుండగా పరాక్ ఎం.ఎ. విద్యార్థి శ్రీ నరసింహారెడ్డి అమెను రాయరంబుపోయాడని, దానికి అమె నిరసన వ్యక్తం చేయగా అతను అమె కంఠం చేతితో పట్టుకొన్నాడని మహారి లలిత తెలియచేసింది.

కాంపస్ ఆవరణలోపుండే పోలీసులపై నాకా నమ్మకం లేనందువల్ల ఈ సంఘటనపై ఫిర్యాదు ఇప్పటికీ జరగలేదని మహారి లలిత తెలియచేశారు.

గెలుపు

ఊర్వశి శారద మరోసారి మహిళల హృదయాలను దోచుకుంది! చూడండి!....

హారతి

నేడే విడుదల

యం.యస్.రెడ్డి సమర్పించు సుందరం మూవీస్ శతదినోత్సవ చిత్రం



ఊరికి ఉపకారి

నిర్మాత: మోహన్ రెడ్డి దర్శకత్వం: వి.యస్.ఆర్.దాస్

విజయలలిత AdaMandir

రాష్ట్ర కిసాన్ ఫ్రంట్ ప్రథమ మహాసభ

30న మండపేటలో ఏర్పాటు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 18— ఇన సంఘానికి చెందిన కిసాన్ ఫ్రంట్ ప్రథమ రాష్ట్ర మహాసభ తూర్పుగోదావరి జిల్లా మండపేటలో అక్టోబరు 30 వ తేదీన జరుగుతుంది. అఖిల భారత కిసాన్ ఫ్రంట్ కన్వీనర్, పార్లమెంటు సభ్యుడు శ్రీ భైరాన్ సింగ్ షేఖావత్ మహాసభకు ప్రారంభోత్సవం చేస్తారు.

శ్రీ వట్టూరి సుబ్బారావు అధ్యక్షతన ఆహ్వాన సంఘం ఏర్పడినట్లు శ్రీ ఎం. జగన్ మోహన్ రెడ్డి తెలియజేశారు.

గాంధి మెడికల్ కాలేజీ కాన్వొకేషన్

30 వ తేదీన హైదరాబాద్‌లో ఏర్పాటు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 18— గాంధి మెడికల్ కాలేజి మినీ కాన్వొకేషన్ అక్టోబరు 30 వ తేదీ సాయంత్రం 5 గంటలకు ఇక్కడ జరుగుతుంది.

1972 డిసెంబరులోను, 1973 ఫిబ్రవరి మార్చిలలోను, 1973 జూన్, జులై నెలలలో జరిగిన ఫైనల్ ఎం. బి. బి. ఎస్. పరీక్షలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు డిగ్రీ సర్టిఫికెట్లను అందచేస్తారు.

అఖిలభారత నృత్య, సంగీత పోటీలు

హైదరాబాద్‌లో వచ్చే జనవరిలో ఏర్పాటు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 18—వై. ఎం. సి. ఎ. ఏర్పాటుచేసిన నవ్య నాటక సమితి నిర్వహిస్తున్న నవమ అఖిలభారత సంగీత, నృత్య పోటీలు 1975 జనవరి మూడవ వారంలో హైదరాబాద్‌లో జరుగుతాయి. డిసెంబరు 10వ తేదీలోపల పోటీలో పాల్గొనదలచినవారు దరఖాస్తులు పంపించాలి.

1975 మహిళా సంవత్సరం

పథకాలు రూపొందించేందుకు ఉపసంఘం ఏర్పాటు

న్యూఢిల్లీ, అక్టోబర్ 18— 1975 వ సంవత్సరంలో అంతర్జాతీయ మహిళా సంవత్సరాన్ని పాటించడానికి పథకాలు తయారుచేసే నిమిత్తం అఖిల భారత మహిళా సంఘాలకు చెందిన సన్నాహక సంఘం శ్రీమతి లక్ష్మీసదాశివమూర్తి అధ్యక్షతన అయిదుగురు సభ్యులు కలిగిన ఒక ఉపసంఘాన్ని ఏర్పాటు చేసింది.

ఈ సన్నాహక సంఘానికి ముఖ్య పోషకులుగా వుండవలసిందని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధిని కోరడానికి కూడా నిర్ణయించారు.

అఖిల భారత సభాపతుల మహాసభ

నవంబరు 4 నుంచి షిల్లాంగ్‌లో ఏర్పాటు

షిల్లాంగ్ అక్టోబరు 18— పచ్చీ నవంబరు నాలుగవ తేదీ నుంచి ఇక్కడి ప్రారంభమయ్యే అఖిల భారత సభాపతుల మహాసభకు లోకసభ స్పీకర్ శ్రీ జి. యస్. ధిల్లాన్ అధ్యక్షత వహిస్తారు.

అయిదు రోజులపాటు జరిగే ఈ మహాసభలో పార్లమెంటు అన్ని రాష్ట్రాల కేంద్రపాలిత ప్రాంతాల సభాపతులు సుమారు రెండు వందలమంది అధికారులు పాల్గొంటారని భావిస్తున్నారు.

కాంగ్రెసు సంస్థ ఎన్నికలు వాయిదాపడే సూచనలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 18— కాంగ్రెసు సంస్థ ఎన్నికలు వాయిదా వేయాలని అక్టోబర్ 19 న ఇక్కడ జరిగే కాంగ్రెసు కమిటీ సమావేశంలో దృష్టికు రావచ్చునని తెలుస్తున్నది.

వరదలు, కరవుల వల్ల కాంగ్రెసు సభ్యత్వం చేర్పించే కార్యక్రమం పటిష్టంగా సంతృప్తికరంగా జరగలేదని, అందువల్ల ఎన్నికల వాయిదాకు ఏ. ఐ. సి. సి. కోరడం జరిగిందని అధికార వర్గాలు తెలియచేశాయి.

పెళ్ళికాబోయే యువతీయువకులకు పవిత్ర సందేశాన్ని అందించే చక్కని సాంఘిక చిత్రం!

పద్మనాభం సమర్పించు రేఖా మురళి ప్రొడక్షన్స్

మాంగల్యభాగ్యం

శ్రీకృష్ణ దర్శకత్వం బి.పద్మనాభం నిర్మాత బి.మురళి

లక్ష్మీ పిలిమ్స్

పటమట శ్రీ దుర్గామహాలులో 7 వ. వారం

UNION PUBLIC SERVICE COMMISSION

Advt No. 42

APPLICATIONS ARE INVITED FOR THE FOLLOWING POSTS :

1. **One Asstt Educational Adviser, Edu & S. W. Min.** (*Post pml. apptt on temp basis*).
Pay: Rs. 900-50-1250 (Pre-revised). Age: 40 yrs. EQ: II Cl Master's deg. 7 yrs exp of teaching and/or educational admn.

2. **One Dy Controller of Patents & Designs in Patent Office, Indus Dev Min.** (*Post temp likely to continue indef*).
Pay: Rs. 900-40-1100-50/2-1250. Age: 45 yrs. EQ: Post-grad deg in Phy or Chem or Metallurgy or Engg. 10 yrs res exp with record of original res & published papers or 10 yrs pract exp in respon capacity in indstri & engg concerns of repute.

3. **Five Sr Translation Officrs (Russian/English) in Indian Navy, Def Min.** (*Posts temp likely to continue*) (*One post resvd for SC, failing for ST, failing both unreserved*) (*One post resvd for ST, failing for SC, failing both unreserved*).
Pay: Rs. 700-40-900-EB-40-1100-50-1300. Age: 40 yrs. EQ: (i) Deg in Mech/Elect/Telecom/Prod Engg. (ii) Dip or High Prof Cert in Russian Language [not applicable in case of those who have obtained quals at (i) above at Engg Instns in USSR]. (iii) 2 yrs exp in translation of tech documents from Russian into English & vice-versa.

4. **One SSO-II, Def. Res & Dev Estt, Gwalior, Def Min.** (*Post temp likely to continue indef*).
Pay: Rs. 700-40-900-EB-40-1100-50-1300. Age: Pref below 30 yrs. EQ: II Cl Master's deg in Physical Chem. 2 yrs res exp in use of analytical equipments in stud of physical properties of materials.

5. **One Trg Offcr, Central Instt for Res & Trg in Emp Service, Pusa, Labour Min.** (*Post temp likely to continue indef*). (*Resvd for SC*).
Pay Rs. 700-40-900-EB-40-1100-50-1300. Age: 40 yrs. EQ: Master's deg in Psychology or Edu. 3 yrs exp in Vocational Guidance & Emp Counselling.

6. **Six Asstt Dir Managers, Deptt of Tourism** (*Posts temp likely to continue indef*) (*3 posts resvd for SC*).
Pay: Rs. 650-30-740-35-810-EB-35-880-40-1000-EB-40-1200. Age: 30 yrs. EQ: Deg of recog univ. 3 yrs exp of public relations or publicity or admin work or a dip in Public Admn or trg in public relations with 2 yrs exp as above & familiarity with pieces of tourist interest in India & with history & culture of India.

7. **Two Asstt Engrs (Civil), Engg Deptt, Chandigarh Admin.** (*Posts temp likely to continue indef*) (*One post resvd for ST*).
Pay: Rs. 400-30-700/40-1100. Age: 30 yrs. EQ: Deg in Civil Engg.

8. **One Asstt Dir (Mech Engg), Agri Min.** (*Post temp*).
Pay: Rs. 400-400-450-30-600-35-670-EB-35-950; likely to be revised to Rs. 700-40-900-EB-40-1100-50-1300. Age: 35 yrs. EQ: Deg in Mech/Auto Engg. 3 yrs exp in maintenance & repair of internal combustion engines and/or machine designs.

9. **Two Civilian Asstt Security Offcrs, Corps of Elect & Mech Engg, Def Min.** (*Posts temp likely to continue indef*).
Pay: Rs. 550-25-750-EB-30-900. Age: 35 yrs. EQ: Deg of recog univ. 5 yrs exp of security or fire fighting duties.

10. **Four Architectural Asstts, Civil Wing, Office of Dte Genl of Posts & Telegraphs** (*Posts temp likely to be made pmt*) (*One post resvd for ST*).
Pay: Rs. 550-25-750-EB-30-900. Age: 30 yrs. EQ: Deg in Arch

11. **Three Asstt Managers (On Probation)/Chemists, Deptt of Def Prod, Def Min.** (*Posts pmt*) (*2 posts resvd for SC, failing for ST, failing both unreserved*) (*1 post resvd for ST, failing for SC, failing both unreserved*).
Pay: Rs. 400-400-450-30-600-35-670-EB-35-950. Age: 30 yrs EQ: Must have obtained Master's deg in Chem or Applied Chem or Indstrl Chem or Chemical Tech or Bachelor's deg in Chemical Engg & 3 yrs exp in Chemical Industry or res & lab work connected with mnfctr of chemicals.

12. **Three Sr Invs (Mngment & Information & Res Div), BPE, Fin Min.** (*Post temp likely to continue indef*). (*2 posts resvd for SC*).
Pay: Rs. 325-15-475-EB-20-575; revised to Rs. 550-25-750-EB-30-900. Age: 30 yrs. EQ: M.A. in Com.Econ with Stat as a subject. 2 yrs exp in analytical work pertaining to indstrl econ & business mngment in Govt/Public Undertaking/business concern of repute.

13. **Seven Sr Analysts Dy Managers, DMS, Agri Min.** (*Posts temp likely to continue indef*). (*1 post each resvd for SC & ST*).
Pay: Rs. 325-15-475-EB-20-575; likely to be revised to Rs. 550-900. Age: 30 yrs. EQ: A deg in Dairying or Food Tech or M.Sc. in Chem or Bio-Chem or Dairy Chem. Or Associateship in Fats & Oils of Harcourt Butler Technological Instt, Kanpur.

14. **One Principal Vice Principal/Asstt Inspector of Trg/Indstrl Liaison Offcr-cum-Offcr-in-Charge, Delhi Admn, Delhi** (*Post temp likely to continue indef*) (*Resvd for SC*).
Pay: Rs. 350-25-500-30-590-EB-30-800-EB-30-830-35-900. Age: 40 yrs. EQ: Deg in Engg or Tech & 1 yr's prof or teaching exp in reputed concern or in a trg instt. Or Dip in Engg or Tech & 5 yrs prof or teaching exp in reputed concern or in trg instt.

15. **Two Drug Inspectors (1 Ayurvedic & 1 Unani), DHS, Delhi Admn, Delhi** (*Posts temp likely to continue*).
Pay: Rs. 350-25-500-30-590-EB-30-800-EB-30-830-35-900. Age: 35 yrs. EQ: (A) (i) Deg in Pharmacy or Pharmaceutical Chem or Post-grad deg in Chem with Pharmaceutics as a special subject. Or Associateship Dip of the Instn of Chemist a (Indie) obtained by passing exam with "Analysis of Drugs & Pharmaceuticals" as one of the subjects. Or Pharmaceutical Chemists Dip granted by the Pharmaceutical Society of Great Britain. Or Deg in Medicine or Sc with 1 yr's post-grad trg in lab under (a) a Govt Analyst appointed under the Drugs & Cosmetics Act, 1940 or (b) A Chemical Examiner or (c) A Fellow of the Royal Instt-of Chem of Great Britain (Branch E) or (d) the head of an institution specially approved for the purpose by the appointing authority.. (ii) Undergone pract trg for 6 months in mnfctr of Ayurvedic (incl Siddha) or Unani Drugs. Or (B) Deg in Ayurveda or Siddha or Unani System, as the case may be, conferred by a Univ/State Govt or Statutory Faculties, Councils or Boards of Indian Systems of Medicine recog by the Central Govt or State Govt for this purpose. Or (C) Dip in Ayurveda, Siddha or Unani, as the case may be, granted by a State Govt or an Instn recog by the Central Govt or the State Govt for this purpose.

CORRIGENDUM

Nine (4 immediate plus 5 likely), Regional Dirs Gr IV Dy Regional Dirs/Dy Admin Offcrs/Asstt Insurance Commissioners, Employees' State Insurance Corpn.
(UPSC Advt 19, item 15 published on 11.5.74). No. of posts since increased to 18 (13 immediate plus 5 likely). 1 post resvd for ST, failing for SC, failing both unreserved. 4 posts resvd for SC, failing for ST, failing both unreserved. Closing date extended to 18.11.74 (2.12.74 for candidates abroad). Those who have already applied need not apply again.

CLOSING DATE FOR RECEIPT OF APPLICATIONS IN COMMISSION'S OFFICE: 18.11.74 (2.12.74 for candidates abroad, Andaman, Nicobar and Lakshadweep).

★ The above gives abridged information of posts etc. For details and application forms, write Secretary, UPSC, New Delhi-110011, with unstamped, self-addressed envelope (23×10 cm) giving name of post, item and Advt No.
★ Age on 1.1.74 (age concessions for displaced persons, SC, ST and Govt. servants unless stated otherwise).
★ Qualifications relaxable at Commission's discretion.
★ Higher initial pay may be given according to qualifications.
★ Application Fee in Indian Postal Order for Rs. 8 (Rs. 2 for SC and ST); candidates abroad pay fee to Indian Embassy.

ABBREVIATIONS : SC—Scheduled Castes; ST—Scheduled Tribes; Resvd—Reserved; EQ—Essential Qualifications

COMBINED DEFENCE SERVICES EXAMINATION, APRIL 1975

TO BE HELD ON 25TH APRIL, 1975

Indian Military Academy and Naval Academy Courses—Candidates born after 1st January, 1954 and before 2nd January, 1957 only eligible. *Short Service Commission (Non-Technical Course)*—Candidates born after 1st July, 1952 and before 2nd January, 1957 only eligible. *Qualifications:* A degree or equivalent.

Details and forms obtainable from Secretary on payment of Re. 1 by MO or cash payment at UPSC counter. Forms also obtainable free from Army and Naval Authorities.
Closing date: 16th December, 1974 (30th December, 1974 for candidates abroad).

4/vp 560 (30) / 74

బీహార్ నాయకత్వంలో మార్పుకు కాంగ్రెసు అధిష్ఠానవర్గం సుముఖత

గఫూర్ స్థానంలో శ్రీ హరినాథమిశ్రా, లేక శ్రీమతి రామదులారి సిన్హా ఎన్నిక కావచ్చునట

న్యూఢిల్లీ, అక్టోబర్ 17— ఈ వారాంతంలో కాంగ్రెసు అధ్యక్ష పదవిని స్వీకరించనున్న శ్రీ దేవకాంత్ బరువా బీహార్ కాంగ్రెసు లెజిస్లేటర్ పార్టీ నాయకత్వంలో మార్పుగురించి లెజిస్లేచర్లో చర్చించడానికి 28 వ తేదీన పాట్నా వెడుతున్నారు.

పార్టీ సమైక్యతను కాపాడడానికి, శ్రీ జయప్రకాశ్ నారాయణ్ నాయకత్వాన ఏర్పడిన పరిస్థితిని ఎదుర్కొనడానికి పార్టీ నాయకత్వం మార్పు అవసరమని కాంగ్రెసు అధిష్ఠానవర్గం అభిప్రాయముతున్నట్లు కానవస్తున్నది

పార్టీ నాయకత్వంనుంచి శ్రీ అబ్దుల్ గఫూర్‌ను తొలగించాలని కొంతమంది పార్టీ లెజిస్లేటర్లు చాలా కాలంగా కోరుతున్నారు కాంగ్రెసు పార్టీని బలపరుస్తున్న ప్రతిపక్ష పార్టీ కమ్యూనిస్టు పార్టీ కూడా నాయకత్వం మారాలని కోరుతున్నది.

శ్రీ గఫూర్ వారసులలో శ్రీ హరినాథ మిశ్రా, శ్రీమతి రామదులారి సిన్హాల పేర్లు వినవస్తున్నవి. అయితే, శ్రీ మిశ్రా పేరు పార్టీలో అందరికీ ఆమోదయోగ్యమైనది కావచ్చునని పార్టీ వర్గాలవారు చెబుతున్నారు

శ్రీ బరువా పాట్నా వచ్చి పరిస్థితి నిర్ణయం గత రాత్రి ఆయన ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధిని కలుసుకున్నప్పుడు జరిగినట్టు తెలుస్తున్నది.

తెలుగు అకాడమీ పునర్నిర్మాణం

అధ్యక్షుడుగా విద్యామంత్రి శ్రీ ఎం. వి. కృష్ణారావు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 17— విద్యా మంత్రి శ్రీ ఎం. వి. కృష్ణారావు అధ్యక్షుడుగా తెలుగు అకాడమీని రాష్ట్ర ప్రభుత్వం పునర్నిర్మించింది.

తెలుగులో పాఠ్యగ్రంథాల తర్జుమాచేసి, ప్రచురించే బాధ్యతకలిగి అకాడమీ ఏర్పడినప్పటినుంచి శ్రీ పి. వి. నరసింహారావు దానికి అధ్యక్షులుగా వున్నారు.

ఇప్పుడు నియమించిన కొత్త మేనేజింగ్ కమిటీలో విద్యా మంత్రి, తొమ్మిదిమంది అధికారులతోపాటు, ఐదుగురు అనధికార సభ్యులు కూడా వున్నారు.

తొమ్మిదిమంది అధికార సభ్యులలో, ఐదుగురు వైస్ ఛాన్సలర్లు. విద్యా శాఖ డైరెక్టరు, సాంకేతిక విద్యా డైరెక్టరు, ఆర్థిక శాఖ కార్యదర్శి, అధికార భాషా వర్గం స్పెషల్ ఆఫీసరు వుంటారు.

అనధికార సభ్యులు. శ్రీ మోటూరి సత్యనారాయణ, డాక్టర్ టి. దొణప్ప (ఆంధ్ర విశ్వవిద్యాలయం). డాక్టర్ జె. చెన్నారెడ్డి. శ్రీ బోయి భీమన్న, శ్రీ ఖండవల్లి లక్ష్మీరంజనం.

విద్యుచ్ఛక్తి వినియోగంపై ఆంక్షల రద్దు

ముఖ్యమంత్రి ప్రకటన

హైదరాబాద్, అక్టోబరు 17 — రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి వినియోగంపై ఆంక్షలను రద్దుచేసినట్టు ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు నేడిక్కడ ప్రకటించారు ఇది వెంటనే అమలులోకి రాగలదని ఆయన చెప్పారు

విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాలలో పర్యటించి తిరిగి వచ్చిన వెంటనే ఆయన ఈ ప్రకటన చేశారు.

కాంగ్రెసు కమిటీముందు ప్రెసిడెంట్ సాక్ష్యం

అమెరికన్ చరిత్రలోనే ప్రప్రథమం రావచ్చునట

వాషింగ్టన్, అక్టోబర్ 17—వాటర్ గేట్ ఉదంతంలో మాజీ ప్రెసిడెంట్ నిక్సన్‌కు తాను క్షమాభిక్ష ప్రదానం చేయడానికిగల కారణాలను ప్రెసిడెంట్ ఫోర్డు గేరు ప్రతినిధుల సభ జుడీషియరీ కమిటీకి వివరించారు

వంద సంవత్సరాలలో — బహుశా అమెరికా చరిత్రలోనే ప్రెసిడెంట్ కాంగ్రెసు కమిటీ ముందు సాక్ష్యం చెప్పడం ఇదే ప్రథమం కావచ్చునని అనుకుంటున్నారు.

లోగడ ప్రెసిడెంట్ హారీ ట్రూమాన్, ప్రెసిడెంట్ అబ్రహాం లింకన్‌లు కాంగ్రెసు కమిటీల ముందు సాక్ష్యం చెప్పి వుండవచ్చునేమోనని కొంతమంది అభిప్రాయపడుతున్నారు.

నిక్సన్‌కు క్షమాభిక్ష ప్రదానం చేయడంపై జుడీషియరీ కమిటీ ప్రశ్నలకు తాను సమాధానం చెప్పగలనని ఫోర్డు స్వచ్ఛందంగా తెలియజేశారు.

నిక్సన్‌కు క్షమాభిక్ష ప్రదానం చేయడంలో ముందుగా ఎట్టి లాలూచీ లేదని ఫోర్డ్ చెప్పారు

నిక్సన్ రాజీనామాచేసి, తాను ప్రెసిడెంట్ అయిన పక్షంలో నిక్సన్‌కు క్షమాభిక్ష ప్రదానంచేసే విషయమై ఎట్టి ఒప్పందం జరగలేదని ఆయన పేర్కొన్నారు

వరంగల్లు వర్తకుని విడుదల : హైకోర్టు ఉత్తర్వు

హైదరాబాద్, అక్టోబరు 18— న్యాయమూర్తులు శ్రీ చిన్నపరెడ్డి, శ్రీ యు ఖుదార్‌లతో కూడిన హైకోర్టు డివిజన్ బెంచి అంతరంగిక భద్రతా చట్టం కింద అరెస్టు చేసిన శ్రీ తమ్మన సీతారామాంజనేయులును విడుదల చేయాలని ఆదేశించింది.

శ్రీ సీతారామాంజనేయులు వరంగల్లుకు చెందినవారు.

ఈ డిటెన్యూ నిర్వహించిన ఖాతాలు అవకతవకగా లేవని, అందుచేత ఆయనను డిటెన్షన్‌లో వుంచడం సక్రమం కాదని కోర్టు నిర్ణయించింది.

కాశ్మీర్‌పై అబ్దుల్లా మంకుపట్టు

1953నాటి ప్రతిపత్తిని ఆమోదించకపోతే ఢిల్లీతో చర్చలు నిరర్థకమని ప్రకటన

శ్రీనగర్, అక్టోబర్ 18 — కాశ్మీర్‌లో 1953 నాటి పరిస్థితిని పునరుద్ధరించాలన్న తన వాదాన్ని మార్చుకొనబోనని షేక్ అబ్దుల్లా ఉద్ఘాటించారు.

ఈ కోరికను నెరవేర్చకపోతే న్యూఢిల్లీలో తాను జరుపుతున్న చర్చలు నిష్ప్రయోజనం కాగలవని ఇక్కడ ఈద్ పండుగ సందర్భంలో జరిగిన బ్రహ్మాండమైన సభలో ప్రసంగిస్తూ షేక్ అబ్దుల్లా ప్రకటించారు.

కాశ్మీర్ భవిష్యత్తుపై తాను జరిపే చర్చలకు 1953 ఆగస్టు ఎనిమిదవ తేదీన తనను అధికారంనుంచి తొలగించినరోజు కాశ్మీర్‌కు ఏ విధమైన రాజ్యాంగ ప్రతిపత్తి కలదో దాన్ని పునరుద్ధరించడం ఒక్కటే ప్రాతిపదిక అని తాను స్పష్టంచేసినట్టు శ్రీ అబ్దుల్లా తెలియజేశారు.

ఈ వాదాన్ని అమోదిస్తేనే చర్చలలో పురోభివృద్ధి సాధ్యమని, లేకపోతే, చర్చలు జరపడం అర్థరహితంకాగలదని శ్రీ అబ్దుల్లా స్పష్టంచేశారు.

ప్రజల నుద్దేశించి మాట్లాడుతూ శ్రీ అబ్దుల్లా ఇలా అన్నారు,- "మీ గౌరవ స్వాతంత్ర్యాలపై మేము బేరాలు చేయలేము"

అధికారంలోకి రావడం ఒక్కటే తన ఆశయం కాదని, అదే తన లక్ష్యమైతే ఏ విధమైన సమస్య వుండబోదని, కాని, తన ప్రజలకు గౌరవప్రదమైన జీవితాన్ని పంచకూర్చాలన్న లక్ష్యాన్ని సాధించడానికే తాను తన వాదాన్ని మార్చుకొనబోనని షేక్ అబ్దుల్లా ఉద్ఘాటించారు.

ఈ కోరికను నెరవేర్చకపోతే న్యూఢిల్లీలో తాను జరుపుతున్న చర్చలు నిష్ప్రయోజనం కాగలవని ఇక్కడ ఈద్ పండుగ సందర్భంలో జరిగిన బ్రహ్మాండమైన సభలో ప్రసంగిస్తూ షేక్ అబ్దుల్లా ప్రకటించారు.

కాశ్మీర్ భవిష్యత్తుపై తాను జరిపే చర్చలకు 1953 ఆగస్టు ఎనిమిదవ తేదీన తనను అధికారంనుంచి తొలగించినరోజు కాశ్మీర్‌కు ఏ విధమైన రాజ్యాంగ ప్రతిపత్తి కలదో దాన్ని పునరుద్ధరించడం ఒక్కటే ప్రాతిపదిక అని తాను స్పష్టంచేసినట్టు శ్రీ అబ్దుల్లా తెలియజేశారు.

ఈ వాదాన్ని అమోదిస్తేనే చర్చలలో పురోభివృద్ధి సాధ్యమని. లేకపోతే, చర్చలు జరపడం అర్థరహితంకాగలదని శ్రీ అబ్దుల్లా స్పష్టంచేశారు.

ప్రజల నుద్దేశించి మాట్లాడుతూ శ్రీ అబ్దుల్లా ఇలా అన్నారు,- "మీ గౌరవ స్వాతంత్ర్యాలపై మేము బేరాలు చేయలేము"

అధికారంలోకి రావడం ఒక్కటే తన ఆశయం కాదని. అదే తన లక్ష్యమైతే ఏ విధమైన సమస్య వుండబోదని. కాని. తన

రాష్ట్రపతి ఉద్బోధ

(1 వ పేజీ తరువాయి)

వివిధ ప్రాంతాలలో దేవు ఈద్ పండుగను అత్యంత ఉత్సాహంతో జరుపుకున్నారు.

ఈద్ బంధువులు ఒకరోజు ముందుగా కనిపించడంవల్ల కేరళలో ఈద్ పండుగను నిన్ననే జరుపుకున్నారు.

ఇక్కడ ఈద్గాపద్ద దాదాపు ఒక లక్ష మంది జరిపిన ప్రార్థనా సమావేశంలో రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ పాల్గొన్నారు. ఈ ప్రార్థనలలో అనేక ముస్లిమ్ దేశాల దౌత్య కార్యాలయాల అధికారులు కూడా పాల్గొన్నారు.

ప్రార్థనానంతరం రాష్ట్రపతి ప్రసంగిస్తూ, భారత దేశం అనేక మతాలు, భాషలు కలిగిన దేశమని. ప్రతి ఒక్కరికి స్వాతంత్ర్యం హక్కు ఉందని అన్నారు. ప్రతి పౌరుడు సమగ్ర అవగాహన పెంపొందడానికి శక్తి కొలది కృషిచేయాలని రాష్ట్రపతి చెప్పారు.

ఈదానుంచి తిరిగి వచ్చిన తరువాత రాష్ట్రపతి భవన్ వద్ద రాష్ట్రపతికి ఉపరాష్ట్రపతి, ప్రధాని క్యాబినెట్ మంత్రులు, దౌత్య కార్యాలయాల అధికారులు ఈద్ శుభాకాంక్షలను తెలియచేశారు.

జమ్మూకాశ్మీరు, పశ్చిమ బెంగాల్, జమియా మిల్లియా మసీదులవద్ద వేలాది ముస్లిమ్‌లు నేడు ఈద్ ప్రార్థనలు జరిపారు.

ఇండియా చేరా కెట్లనిర్మాణం: శ్రీ మొయినిహాన్ ఆందోళన

వాషింగ్టన్, అక్టోబర్ 18— "ఇండియాలో అమెరికా రాయబారి శ్రీ డేనియల్ పాట్రిక్ మొయినిహాన్ రాకెట్లను నిర్మించే కార్యక్రమాన్ని ఇండియా నిర్వహిస్తున్నదనే విషయాన్ని ధ్రువపరచారు. ఇండియా అణ్వస్త్ర పాటవాన్ని అభివృద్ధిపరచకోవడం ఎట్లా ఆసన తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు" అని ఒక అమెరికన్ కాంగ్రెసు సభ్యుడు వెల్లడించారు

ఇండియా జాతీయ విధానాన్ని నిర్దేశించాలన్న తలంపు తనకు లేదని ఉద్ఘాటిస్తూ. రిపబ్లికన్ పార్టీకి స్టాన్‌ఫోర్డ్ పారిసి (రిపబ్లికన్-కాలిఫోర్నియా) ఒక ప్రకటనలో ఇలా పేర్కొన్నారు.

అణుశక్తి అభివృద్ధిచేసికొనే కార్యక్రమం శాంతియుత ప్రయోజనాలకోసమే అయితే ఇండియా ప్రభుత్వం తన రాకెట్ల నిర్మాణ కార్యక్రమాన్ని దాచిపెట్టాల్సి ప్రయత్నించడానికి కారణ మేమిటి? అది అణ్వస్త్ర వ్యాప్తి నిరోధక సంధి పత్రం మీద సంతకంచేయడానికి ఎందుకు నిరాకరించాలి?

విదేశ సహాయం రూపంలో ఒక్క పెన్నీ అయినా కొత్తగా మంజూరుచేయబోయే ముందు ఈ ప్రశ్నలకు సమాధానాలు పొందే హక్కు అమెరికన్ పన్ను చెల్లింపుదారుకు కలదని నేను భావిస్తున్నాను."

శ్రీ మొయినిహాన్ ప్రస్తావన గురించి పేర్కొంటూ ఇండియా కార్యక్రమం లక్ష్యం లోపలనని శాంతియుత ప్రయోజనాలకోసం పరిశోధన జరపడమే నన్ని వివరణ లభించిందట్టు అమెరికా విదేశాంగ శాఖ ప్రకటించింది

అమెరికా ప్రధాని శ్రీ రాబర్ట్ యాండర్సన్ ఇలా వ్యాఖ్యానించారు :

ఇటీవల ప్రయోగానికి ఎట్టి సామర్థ్యం కావలసివుంటుంది రాకెట్ ప్రయోగానికి కూడా అదే విధమైన సామర్థ్యం అవసరం ఏనేది సర్వసాధారణమైన విషయం.

రాయబారి శ్రీ మొయినిహాన్ చేసిన కాలలో ఇక్కడి కాంగ్రెసు సభ్యులు శ్రీ పారిస్‌ను కలుసుకొన్నప్పుడు ఇదే విషయాన్ని గురించి ప్రస్తావించారు."

అమెరికా సెనెటర్ మంత్రి డాక్టరు హెన్రీ కిసింజర్ అక్టోబర్ 28 వ తేదీన న్యూఢిల్లీ వెళ్ళి. అక్కడి మూడు రోజుల వాటు వున్నప్పుడు ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీతో జరపనున్న చర్చలలో ఇండియా అణ్వస్త్ర పాటవాన్ని అభివృద్ధి పరచకోవడం వల్ల అమెరికా ఆందోళన ప్రధానాంశం కానుందని అధికార వర్గాలు సూచించాయి.

ఇండియాలో ప్రయోగశాలలో సంపాదించిన శక్తి అభివృద్ధి కార్యక్రమాన్ని నిర్వహించాలని ఇండియాలో సమాలోచనలు జరుపుతోందని అమెరికా ఆందోళన వ్యక్తం చేస్తున్నట్టు తెలుస్తున్నది.

అయితే, అణ్వస్త్రాలను సరిపంచడానికి దారితీసే పరిణామాలు ఇవి కావు. వాస్తవానికి ఇటీవల ఇండియా జరిపిన ప్రయోగాలలో ఆ దిశగా ఎక్కడా ఎలాంటి సూచనలు కనిపించలేదని ఇండియా అధికారులు చెప్పారు.

విశాఖపట్నంలో ప్రభుత్వోద్యోగి అరెస్టు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

విశాఖపట్నం, అక్టోబర్ 18— కస్టమ్స్ అప్రైజర్ నుంచి 20 రూపాయలు లంచం పుచ్చుకుంటుండగా జిల్లా ట్రెజరీ ఆఫీసులోని అకౌంటెంట్ శ్రీ పి రామశర్మను అవినీతి నిరోధకశాఖ డివ్యూటీ సూపరింటెండెంట్ శ్రీ వి. రామకృష్ణ దయ్య, ఇన్‌స్పెక్టర్ శ్రీ డి. రామారావు సిబ్బంది సహాయంతో నిన్న పట్టుకున్నారు.

కస్టమ్స్ ఆఫీసుకు చెందిన మొత్తం 9044 రూపాయల ఓవర్ టైమ్ బిల్లును పాస్ చేయడానికి లంచం అడుగుతున్నందున ఆ నీతి నిరోధకశాఖ అధికారులు వల పన్ని ఆ అకౌంటెంట్‌ను పట్టుకున్నారు

శ్రీ రామశర్మను తరువాత జాయింట్ కలెక్టరు ముందు హాజరుపరచారు. ఒక వర్తకుడు అవినీతి నిరోధకశాఖ సిబ్బంది విశాఖపట్నంలో పట్టుకున్న కేసులలో ఇది అయిదవది.

ఎరవాడ జైలులోకు గోవా స్మగ్లర్ డిటెన్యూల బదిలీ

పనాజీ, అక్టోబర్ 18—గోవాలో అంతరంగిక భద్రతా చట్టంకింద అరెస్టుచేసి. అగూడా జైలులో వుంచిన తొమ్మిదిమంది స్మగ్లర్లను నిన్న పూనా సమీపాన గల ఎరవాడ జైలులకు బదిలీచేశారు

స్థానిక ప్రజలలో వారి సంబంధాలను నిరోధించి. కార్యరంగంనుంచి వారిని దూరంగా వుంచే ఉద్దేశంతో ఇట్టి చర్య తీసుకున్నట్టు పోలీసులు చెప్పారు.

"భుట్టో ప్రకటనలో కొత్త అంశమేదీ లేదు": ఢిల్లీ వర్గాల వ్యాఖ్య

న్యూఢిల్లీ, అక్టోబర్ 17— కాశ్మీర్ సమస్యపై ఇండియాతో చర్చలకు తాను సిద్ధమేనని పాకిస్తాన్ ప్రధాని భుట్టో చేసిన తాజా సూచన భుట్టో అలవాటు దొప్పున చేసే ప్రకటనలు తప్ప మరేమీ కొత్తదాని ఢిల్లీవర్గాలవారు అభిప్రాయపడుతున్నారు

సిమ్లా ఒప్పందం ప్రకారం రెండు దేశాలు పరిష్కరించుకోవలసిన సమస్యలలో కాశ్మీర్ సమస్య అరిదని. అందువల్ల భుట్టో. ఇందిరా గాంధి మధ్య మరొక శిఖరాగ్ర సభ సమస్య ఉత్పన్నం కాబోదని అభిజ్ఞవర్గాల వారు చెప్పారు.

సిమ్లా ఒప్పందంలో పెక్కు క్లాజులను క్రమక్రమేణా అమలుపరచడం ద్వారా రెండు దేశాల మధ్య సాధారణ సంబంధాలు నెలకొల్పుకొనడానికి పాకిస్తాన్ ఇంకా పెక్కు చర్యలు గైకొనవలసి వున్నదని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

సిమ్లా ఒప్పందం ఎరిదిలో కాశ్మీర్ సమస్యపై ఇండియాతో చర్చలకు తాను సిద్ధమేనని పాకిస్తాన్ ప్రధాని భుట్టో చెప్పినట్టు పాకిస్తాన్ రేడియో నిన్న తెలియజేసింది.

తమిళనాడులో చెరకు ధర 25శాతం హెచ్చింపు

మద్రాసు, అక్టోబర్ 17—1973-74లో చక్కెర ఫ్యాక్టరీలకు సరఫరా చేసే చెరకు ధరను కేంద్ర ప్రభుత్వం నిర్ణయించినదానికంటె తమిళనాడు ప్రభుత్వం 25 శాతం పెంచింది.

అక్టోబర్ 12 వ తేదీన జరిగిన చెరకు ఉత్పత్తిదార్ల, చక్కెర ఫ్యాక్టరీల యజమానుల సమావేశంలో వివిధ వర్గాలవారు వెలిబుచ్చిన అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని తమిళనాడు ప్రభుత్వం ఈ నిర్ణయం చేసింది.

ఈ నిర్ణయం ప్రకారం తమిళనాడులో చెరకు రకాలన్నిటికి 100 నుంచి 106 రూపాయలవరకు వుంటుంది.

"భూమి రికార్డులను వెంటనే సరిచేయాలి"

రెవిన్యూ మంత్రికి గ్రామాధికారుల విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్ అక్టోబరు 18— రాష్ట్రంలోని మూడు ప్రాంతాలకు చెందిన గ్రామాధికారుల సంఘాల తరపున నేడొక ప్రతినిధివర్గం రెవిన్యూ శాఖ మంత్రి శ్రీ పి నరసారెడ్డిని కలుసుకొని తమ సమస్యలను వివరిస్తూ ఒక సుదీర్ఘమైన విజ్ఞప్తిపత్రాన్ని సమర్పించారు

తమ జీతభత్యాలు ఉద్యోగ నిబంధనలతో పాటు తహసీల్దార్లు మొదలైన స్థానికాధికారులు వ్యవహరిస్తున్న తీరుపట్ల పూర్తిగా అసంతృప్తి చెందిన గ్రామాధికారులు ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి ఇదే పరంగా కొనసాగితే తీవ్రమైన చర్యలు తీసుకొనాలనే అభిప్రాయానికి రావలసివుంటుందని వారు మంత్రికి తెలియజేశారు

ఈరోజు సాయంత్రం మూడు సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు, కార్య వర్గ సభ్యులతోపాటు. గత నాలుగు రోజులుగా నగరంలో జరుగుతున్న గ్రామాధికారుల సభలలో పాల్గొనడానికి హాజరైన తమిళనాడు మహారాష్ట్ర గ్రామాధికారుల సంఘాల ప్రతినిధులు ఎత్తికా ప్రతినిధుల గొష్ఠిలో తమ తమప్రాంతాలకు చెందిన సమస్యలను వివరించారు.

1962 నుంచి 1969 వరకు నియమించిన 18 పదల మంది గ్రామాధికారులు గ్రామ సేవకుల ఉద్యోగాలను భర్తీచేయాలని. గ్రామాధికారులను సస్పెండ్ చేస్తామనే ఆయుధాన్ని ఉపయోగించి బెదిరింపు ధోరణులతో స్థానిక ప్రభుత్వ అధికారులు వ్యవహరించకూడదని వారు కోరుతున్నారు.

ఈ కోర్కెలను మంత్రి సావధానంగా విని కలెక్టర్లకు తగు ఆదేశాలు ఇస్తామని వాగ్దానంచేసినట్టు వారు తెలియచేశారు.

గ్రామాలలో భూమి రికార్డులను, పట్టాలను సరిచేయకపోతే భూ సంస్కరణలు అమలుజరపడం సాధ్యంకాదని. ఎంత భూమి మిగులుతుందనే విషయం కూడా తెలియదని వారు తెలియజేశారు.

ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాలలో 1880 వ సంవత్సరంనవరకు వున్న భూముల పేర్లే పట్టాలలో ఇప్పటికీ అయి వున్నవి విచిత్ర పరిస్థితి కొనసాగుతున్నదని వారు తెలియజేశారు

జాయింట్ పట్టాలను విడదీసినప్పుడే పట్టాదార్లకు పాస్ పుస్తకాలు ఇవ్వడం సాధ్యమౌతుందని అప్పుడే వాస్తవమైన రైతుకు బుదాలుకాని. ఎదురులుకాని లభిస్తాయని. ఈ కార్యక్రమం చేపట్టకుండా భూసంస్కరణలు అమలుజరపడం సాధ్యం కాదని వారు నొక్కి చెప్పారు

పత్రికా ప్రతినిధుల సమావేశంలో శ్రీయుతులు జి. వాగేశ్వరరావు డి. సత్యనారాయణ. కె. రంగారెడ్డి, వై. సంజీవరావు, హెచ్ ఆర్. హెచ్. సర్కార్, పి లక్ష్మీనరసింహారావు హాజరైనారు.

ఆత్మకూరులో 212 బస్తాల యూరియా పట్టివేత

ఆత్మకూరు, అక్టోబరు 18— కర్నూలు జిల్లా ఆత్మకూరునుంచి గుంటూరుజిల్లా వైపుకు రవాణాకోసం దాచివుంచిన 146 బస్తాల యూరియాను చిన్నావుంలో ఇటీవల గిరిజన కోఆపరేటివ్ స్టోర్సు మేనేజరు, డిప్యూటీ తహసీల్దారు శ్రీ కె. నరసింగరావు, సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ వెంకటేశ్వర్లు సహాయంతో వెళ్ళి స్వాధీనం చేసికొన్నారు.

ఈ బృందంవారే మరొక రోజు ఆత్మకూరులో 66 బస్తాల యూరియా, 10 బస్తాల సిమెంటును కూడా పట్టుకొన్నారు.

ఇటీవల రైతులకు కౌంపులమీద ఇస్తున్న ఎరువులు అక్రమంగా రవాణా అవుతున్నాయని ఫిర్యాదులు చాల అందోళనగా వున్నవి.

కర్నూలు డి. ఆర్ ఓ స్థానికాధికారులకు ప్రత్యేకమైన అధికారాలను ఇచ్చి. అక్రమ రవాణా జరగకుండ చూడమని ఆదేశించినట్టు తెలుస్తున్నది

ఆంధ్రప్రదేశ్ లెజిస్లేచర్ కమిటీ

వివిధ పబ్లిక్ రంగం సంస్థల పరిశీలన పూర్తి

న్యూఢిల్లీ, అక్టోబర్ 17—పబ్లిక్ రంగం సంస్థల పని తీరును అధ్యయనం చేస్తున్న ఆంధ్రప్రదేశ్‌కు చెందిన 16మంది సభ్యులగల లెజిస్లేచర్ కమిటీ పశ్చిమ బెంగాల్, హర్యానా, ఢిల్లీ, హిమాచల్ ప్రదేశ్, జమ్ము-కాశ్మీర్‌లలో పర్యటించి నేడిక్కడకు తిరిగి వచ్చింది ఈ కమిటీకి శ్రీ కాజ రామనాథం నాయకుడు

ఆయా రాష్ట్రాలలోని పబ్లిక్ రంగం సంస్థల పని తీరును. ప్రగతిని ఈ కమిటి పరిశీలించింది. ఆయా సంస్థల నిర్వాహకులతో చర్చలు జరిపింది. ఆయా రాష్ట్రాల కానన సభల స్పీకర్‌లతో కూడా కమిటీ చర్చలు జరిపింది కమిటీ సభ్యులు నేటి రాత్రికి హైదరాబాదు బయలుదేరి వెళుతున్నారు.

తమిళనాడులో కరెంటు కోతలు

31 బహిరంగసభల ప్రకటన

న్యూఢిల్లీ, అక్టోబర్ 17— ఇక్కడి ఫిరోజ్‌షా కోట్లా మైదానంలోని ఇటీవల అతాళపాటి నిర్వహించిన సంగీత పోటీలలో గెలుపొందిన 34 మందికి బహుమతులు ప్రదానం చేశారు. వీటిలో 19 మొదటి బహుమతులు, 14 ప్రత్యేక బహుమతులు.

లలితసంగీత విభాగంలో హైదరాబాదుకు చెందిన ఎస్. ఫాదాదేవికి ప్రత్యేక బహుమతి. హిందుస్థానీ సంగీతంలో విజయవాడకు చెందిన మహిళ లక్ష్మీనారాయణలకూడుకు ప్రథమ బహుమతి లభించింది.

హైదరాబాదులో ఆరు ప్రాంతాలలో సి. బి. ఐ. అధికారుల దాడులు

దిగుమతి లైసెన్సుల కుంభకోణం వ్యవహారంలో

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబర్ 17— కడచిన రెండు రోజులలో ఇక్కడి ఇండో-బంగ్లా ట్రేడింగ్ కంపెనీ. మరి అయిదు ఆవరణలను కేంద్ర సేల్ పరిశోధక అధికారులు దాడిచేసి. దిగుమతి లైసెన్సుల కుంభకోణానికి సంబంధించి కొన్ని పత్రాలను స్వాధీనం చేసుకున్నట్టు నేడిక్కడ అధికారికంగా తెలిసింది.

సి. బి. ఐ అధికారులు దాడిచేసిన ఇతర ప్రాంతాలు : ట్రేడింగ్ కంపెనీ అధ్యక్షుడు అలీసిద్దికీ గృహం. కార్యాలయాలు శ్రీ ఎం జి కృష్ణంరాజు నివాసం. యునైటెడ్ మెటల్ ప్రాసెస్సు భాగస్తుడు నరేంద్ర టూపాల్ నివాసం. బొంబాయికి చెందిన బండేల్‌వాల్ మెటల్. ఇంజనీరింగ్‌వర్క్స్ ఏజంటు పి. ఎస్. బండేల్‌వాల్ నివాసం. చందులాల్ బజారులోని యునైటెడ్ మెటల్ ప్రాసెస్సు కార్యాలయం.

శ్రీ టూపాల్. శ్రీ బండేల్‌వాల్ ఇండో-బంగ్లాదేశ్ ట్రేడింగ్ కంపెనికి పైనున్నట్టుగా చెప్పబడుతున్నారు.

ఆకాశవాణి సంగీత పోటీలు

34 బహుమతుల ప్రకటన

న్యూఢిల్లీ, అక్టోబర్ 17— ఇక్కడి ఫిరోజ్‌షా కోట్లా మైదానంలోని ఇటీవల అతాళపాటి నిర్వహించిన సంగీత పోటీలలో గెలుపొందిన 34 మందికి బహుమతులు ప్రదానం చేశారు. వీటిలో 19 మొదటి బహుమతులు, 14 ప్రత్యేక బహుమతులు.

లలితసంగీత విభాగంలో హైదరాబాదుకు చెందిన ఎస్. ఫాదాదేవికి ప్రత్యేక బహుమతి. హిందుస్థానీ సంగీతంలో విజయవాడకు చెందిన మహిళ లక్ష్మీనారాయణలకూడుకు ప్రథమ బహుమతి లభించింది.

కరీంనగర్‌లో ముగ్గురుమంత్రులకు సన్మానం

వేములవాడ, అక్టోబరు 18—

కరీంనగరం పట్టణంలో ముగ్గురు మంత్రులను. ఆర్.టి.సి చైర్మన్ శ్రీ పి. నరసింగరావును ఎజిలు సన్మానించారు సభకు శ్రీ వి. శ్రీనివాసరావు అధ్యక్షతవహించారు.

శ్రీ పి. నరసింగరావు మాట్లాడుతూ కరీంనగరంలో ఆర్. టి. సి రీజనల్ వర్క్‌షాప్‌ను త్వరలోనే ఏర్పాటు చేయనున్నట్టు ప్రకటించారు. ఇందులో దాదాపు 1500 మందికి ఉద్యోగావకాశాలను కలుగచేస్తామని. కరీంనగరంలో పెద్ద బస్సుస్టాండును ఏర్పాటు చేయగలమని ఆయన వెల్లడించారు.

శ్రీయుతులు ఎం. సత్యనారాయణరావు. తులసీరాం. కృష్ణారెడ్డి. సాయిరెడ్డి. శ్రీమతి ప్రేమలతాదేవి. వెంకటరామారావు. రాజలింగం. శంకరయ్య. ముగ్గురు మంత్రులు మాట్లాడారు.

"కల్తీ అనుమానంపై నిర్బంధం సక్రమమే"

—సుప్రీంకోర్టు తీర్పు

న్యూఢిల్లీ, అక్టోబరు 17— పెద్దమొత్తాన అహారం పదార్థాలలో అదేపనిగా కల్తీ చేసే వారిని అంతరంగిక భద్రతా చట్టంకింద నిర్బంధించడం సమంజసమేనని సుప్రీం కోర్టు నేడు తీర్పు చెప్పింది.

ఆహారం కల్తీకి సంబంధించిన ఒక కేసులో కోర్టు తీర్పు చెబుతూ. ఆహారంలో కల్తీ. ముఖ్యంగా ఒక పద్ధతి ప్రకారం జరీయెత్తున కల్తీకి పాల్పడితే. ప్రజలకు అత్యవసరమైన సరఫరాలకు హానికరమైనదని. అంతరంగిక భద్రతా చట్టం మూడవ నిబంధనకింద అలాంటి వారిని నిర్బంధించడం సమంజసమేనని పేర్కొన్నారు

ప్రజలకు కల్తీ లేకుండా అమ్మే వస్తువులు సరఫరాకావాలి. సమాజానికి అత్యవసరమైన సర్వీసులను అంతరాయం కలిగించి నట్టవుతుందని న్యాయమూర్తులు శ్రీ వి ఆర్ కృష్ణయ్య. శ్రీ ఆర్ ఎస్. సర్కారియాలతోకూడిన కోర్టు డివిజన్ బెంచి తన తీర్పులో స్పష్టంచేసింది.

కొత్తపూరీకు చెందిన ఢిల్లీ. మిల్లు యజమాని లాలు బంగేలాల్ తనను నిర్బంధించడాన్ని సమర్థించేస్తూ పిట్టుకున్న హేబియస్ కార్పస్ పిటిషనును కొట్టివేసింది. అయితే. అల్పమైన నేరానికు ఈ చట్టాన్ని వినియోగించడానికి కోర్టు ప్రయత్నాన్ని హెచ్చరించింది.

ఏడు బస్తాల రంపపు పొట్టు. 15 బస్తాల మిల్లో తయారైన అప్పంలపిండి రంగులను. 70 బస్తాల మిరప పొడి తనాలు. టీ ఆకులు లాగా కనబడేటి ఒక రకం సన్నని ఆకులు. గాడిద పేడ ఒక టిన్ను. శ్రీ బంగేలాల్ పట్ట దొరికినందున. అతి కల్తీ జరపడానికి ఉద్దేశించినదనే ఆరోపణతో ప్రభుత్వం అయనను గత మార్చి 18న నిర్బంధించింది.

"ఆహారోద్యమం ఆగదు"

—సుప్రీంకోర్టు తీర్పు

న్యూఢిల్లీ, అక్టోబరు 17— పెద్దమొత్తాన అహారం పదార్థాలలో అదేపనిగా కల్తీ చేసే వారిని అంతరంగిక భద్రతా చట్టంకింద నిర్బంధించడం సమంజసమేనని సుప్రీం కోర్టు నేడు తీర్పు చెప్పింది.

ఆహారం కల్తీకి సంబంధించిన ఒక కేసులో కోర్టు తీర్పు చెబుతూ. ఆహారంలో కల్తీ. ముఖ్యంగా ఒక పద్ధతి ప్రకారం జరీయెత్తున కల్తీకి పాల్పడితే. ప్రజలకు అత్యవసరమైన సరఫరాలకు హానికరమైనదని. అంతరంగిక భద్రతా చట్టం మూడవ నిబంధనకింద అలాంటి వారిని నిర్బంధించడం సమంజసమేనని పేర్కొన్నారు

ప్రజలకు కల్తీ లేకుండా అమ్మే వస్తువులు సరఫరాకావాలి. సమాజానికి అత్యవసరమైన సర్వీసులను అంతరాయం కలిగించి నట్టవుతుందని న్యాయమూర్తులు శ్రీ వి ఆర్ కృష్ణయ్య. శ్రీ ఆర్ ఎస్. సర్కారియాలతోకూడిన కోర్టు డివిజన్ బెంచి తన తీర్పులో స్పష్టంచ

దుర్భిక్ష ప్రాంతాలకు నెలాఖరుకు పూర్తి సాయం

విశాఖ, శ్రీకాకుళం జిల్లా పరిషత్తు సభ్యుల సంయుక్త సమావేశంలో ముఖ్యమంత్రి హామీ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

శ్రీకాకుళం, అక్టోబరు 18— విశాఖపట్నం జిల్లాలో పోలీసుపుడు శ్రీకాకుళం జిల్లాలో దుర్భిక్షపరిస్థితి నీవ్రంగాపుందని ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు, విశాఖ, శ్రీకాకుళం జిల్లా పరిషత్తు సభ్యుల సంయుక్త సమావేశంలో ప్రసంగిస్తూ అన్నారు. దుర్భిక్షాన్ని ఎదుర్కొంటున్న ప్రాంతాలకు ఈ నెలాఖరులోగా పూర్తి సహాయం చేయగలనని ఆయన హామీ ఇచ్చారు.

ప్రస్తుతంపున్న 2,500 టన్నుల కోటాగాక అదనంగా మరి 15 వందల టన్నుల బియ్యం విడుదల చేయనున్నట్లు కూడా ఆయన చెప్పారు.

మూడుదశల పద్ధతిలో ఎన్నికలు జరిపాలని, నిధులకొరత, పంచాయతీరాజ్ వ్యవస్థ పెరుగుదలకు అవరోధంగా వున్నదని శ్రీ వెంగళరావు ఉద్ఘాటించారు. శ్రీ బల్వంత్‌రాయ్ మెహతా సిఫారసుల ప్రకారం పంచాయతీరాజ్ వ్యవస్థలో ప్రజలపాత్ర పుండాలన్నారు

శ్రీకాకుళంజిల్లాలో నీటిపనరులు సమృద్ధిగా వున్నందున వాటిని సక్రమంగా వినియోగించుకోవాలని ముఖ్యమంత్రి అన్నారు.

జిల్లాకు అవసరమైనంతమేరకు ఎరువులు సరఫరా చేయుండగలనని కూడా ఆయన హామీ ఇచ్చారు.

తొలుత శ్రీకాకుళం జిల్లాపరిషత్తు అధ్యక్షుడు శ్రీ ఏ. రామశేఖరం, విశాఖపట్నం జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ సాగి సీతారామరాజు ముఖ్యమంత్రికి వినతిపత్రం సమర్పిస్తూ, గ్రామీణప్రాంతాలలో చౌకడిపోలు ప్రారంభించాలని, చిన్నతరహా పరిశ్రమలను మరమ్మతులు చేపట్టాలని, దుర్భిక్ష కార్యక్రమాలకు మరిన్ని నిధులు విడుదలచేయాలని కోరారు. శ్రీ వెంగళరావు కమిటీ సిఫారసులు అమలుజరపాలనికూడా అభ్యర్థించారు

గోదావరి నదీజలాలు విశాఖకు మళ్ళించే పథకంకోసం విశాఖజిల్లాకు మూడుకోట్ల, వంశధార ప్రాజెక్టుకు చెందిన గొట్ట ప్యాకేజీ నిధ్యాన్నం పూర్తిచేయడానికి శ్రీకాకుళం జిల్లాకు రెండుకోట్ల రూపాయలు మంజూరు చేయాలని వారు కోరారు.

సమావేశానికి మంత్రి శ్రీ ఎల్. లక్ష్మణదాసు అధ్యక్షతవహిస్తూ, పంచాయతీరాజ్ వ్యవస్థను పెరుగుపరచాలన్నారు. దుర్భిక్ష పరిస్థితుల్ని ఎదుర్కొనడానికి రెండు జిల్లాలు చేసిన సంయుక్త కృషి ప్రభుత్వం కన్న వృష్టిని కేంద్రీకరించగలిగేలా చేసిందన్నారు

శ్రీ విన్నూ జగన్నాథం విజ్ఞప్తి పత్రం సమర్పిస్తూ, గ్రామీణ, పట్టణప్రాంతాలలో, పేదలకు తీవ్రంగా విద్యుత్సరఫరా వస్తువులు సరఫరాచేయాలని కోరారు. రోజుకు కనీసం బాటికి కనీసం కిలో బియ్యం ఇవ్వాలని అభ్యర్థించారు.

జిల్లాలో కొత్త పరిశ్రమలకు 15 శాతం సబ్సిడీ

జిల్లాలో కొత్త పరిశ్రమలు నెలకొల్పవలసిందిగా ముఖ్యమంత్రి పారిశ్రామిక వేత్తలకు సూచిస్తూ, ఇక్కడ నెలకొల్పే ఎరిప్రదేశాలకు 15 శాతం సబ్సిడీ ఇవ్వగలమని తెలిపారు.

త్వరలోనే కాకరపల్లిలో సోడా యాష్ ఫ్యాక్టరీ నెలకొల్పనున్నట్టు శ్రీ వెంగళరావు చెప్పారు.

సమావేశంలో మంత్రులు శ్రీయుతులు బొట్టం శ్రీరామమూర్తి, వి. నరసారెడ్డి, సాగి సూర్యనారాయణరాజు, శ్రీకాకుళం జిల్లా కలెక్టరు శ్రీ మునివెంకటప్ప కూడా పాల్గొన్నారు.

సమావేశంలో భోగాపురం పంచాయితీ సమితి అధ్యక్షుడు శ్రీ కె. ఎ స్వామి ప్రసంగిస్తూ, గ్రామాలలో వుండే చేతివృత్తులవారి పరిస్థితులు మెరుగుపరచాలని, వారి ఉత్పత్తులు మార్కెటింగ్ చేయడానికి సౌకర్యాలు కలుగజేయాలని సూచించారు.

దుర్భిక్ష ప్రాంతాలను ప్రకటించవలసినందిగా శ్రీ గొడు అప్పన్న, శ్రీ సిహెచ్. సీతారామనాయుడు కోరారు.

జూలరులకు నైలాన్ దారం పంపిణీ

సన్నకారు రైతుల అభివృద్ధి సంస్థ పథకం క్రింద మత్స్యకారులకు నైలాన్ దారం, చిన్నపడవలను ముఖ్యమంత్రివంచి పెడుతూ, పేదరైతులు, కౌలుదారులు, గిరిజనులకు, గిరిజనాభ్యుదయ సంస్థ, చిన్నరైతుల అభివృద్ధి సంస్థలద్వారా సహాయం చేయడమే ప్రభుత్వ ధ్యేయమని ఉద్ఘాటించారు. ఆయన అయిదులక్షలరూపాయల మేరకు చెక్కులను బహూకరించారు

శ్రీకాకుళం సహకార కేంద్ర బ్యాంకు, మత్స్యకారులకు లక్షరూపాయల ఋణం ఇచ్చింది. అయిదెకరాలకు మించని చిన్న రైతులకు స్టాంపుడ్యూటీ మినహాయించారు.

కలెక్టరు కార్యాలయంలో జరిగిన అధికారుల సమావేశంలో ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ, అక్రమ నిల్వదారులను, దొంగవ్యాపారులను పట్టుకోవడంలో ఎట్టిదయ చూపించవలదని హెచ్చరించారు. దుర్భిక్ష కార్యక్రమాలు వెంటనే చేపట్టవలసిందిగా ఆయన ఇంజనీర్లను ఆదేశించారు. అయిదు సంవత్సరాల దళారీ పథకంక్రింద మధ్యరకం నేద్యపు పనులను చేపట్టవలసిందిగా సూచించారు. గిరిజన ప్రాంతాలకు విద్యుత్ సరఫరాచేసే విధిత్తం లభించే విధుల నన్నింటిని అప్పచేయవలసిందిగా ఆయన విద్యుచ్ఛక్తి శాఖ అధికారులకు చెప్పారు.

అడుదాలపలసలో రీ రోలింగ్ మిల్లుకు శంకుస్థాపన

అడుదాలపలస పారిశ్రామికవాడలో 22 లక్షల వ్యయంతో నెలకొల్పనున్న రీరోలింగ్ మిల్లుకు ముఖ్యమంత్రి నిన్న శంకుస్థాపన చేశారు.

మిల్లు మేనేజింగ్ పార్టనర్ శ్రీ కె. వీరారెడ్డి పరిశ్రమ స్థాపనకు సంబంధించి కోరారు. విద్యుచ్ఛక్తి కొరతగా వుందని, టన్‌నేజ్ మీద సబ్సిడీ లభించడం లేదని శ్రీ బి నారాయణమూర్తి, తదితర పరిశ్రమదారులు ముఖ్యమంత్రికి చెప్పారు.

శ్రీకాకుళం బాలుర హాస్టల్‌కు ప్రారంభోత్సవం

శ్రీకాకుళంలో ప్రభుత్వ కాలేజి బాలుర హాస్టల్‌కు శ్రీ వెంగళరావు ప్రారంభోత్సవం చేశారు. దీనిలో 75మంది బాలురకు సౌకర్యాలుంటాయి.

స్వయం ఉపాధి పథకం కింద ఆదుర్వపు వస్తువుల కేంద్రాలకు కూడా ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం చేశారు. ఈ కేంద్రాలకు సాంఘిక సంక్షేమ శాఖ ఒక్కొక్కదానికి 800 రూపాయల చొప్పున ఋణ సహాయం చేసింది. ఈ సొమ్మును పంద బాయిదాలలో తిరిగి చెల్లించవలసి వుంటుంది. వీటికి వడ్డీ వుండదు.

తర్వాత ముఖ్యమంత్రి గాంధి విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ విగ్రహాన్ని శ్రీ పేర్ల కామరాజు బహూకరించారు.

మిని సూపర్ బజార్ భవనాలు

68 వేల వ్యయంతో నిర్మించిన మిని సూపర్ బజార్ భవనాలకు కూడా శ్రీ వెంగళరావు ప్రారంభోత్సవం చేశారు.

ఇంటర్మీడియెట్ పరీక్షఫీజు చెల్లింపు

నవంబరు 15 ఆఖరు తేదీ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 18— వచ్చే ఏప్రిల్ నెలలో జరిగే ఇంటర్మీడియెట్ పరీక్షకు హాజరయ్యే ప్రయివేట్ అభ్యర్థులు తమ పరీక్ష ఫీజును నవంబరు 15 వ తేదీ లోపల చెల్లించాలని బోర్డు కార్యాలయం నిన్న ఒక ప్రకటన చేసింది.

నవంబరు 25 వ తేదీవరకు అయిదు రూపాయలు, డిసెంబరు అయిదవ తేదీవరకు 10రూపాయలు, 18 వరకు 35 రూపాయలు అవరాధ రుసుంతో పాటు రుసుం చెల్లించవచ్చు.

రెండు ప్రెంచి యుద్ధ నౌకలు తమ సుహృద్భావ పర్యటనసందర్భంలో నాలుగు రోజులపాటు గడిపే నిమిత్తం అక్టోబర్ 17వ తేదీన మద్రాసు హార్బర్‌కు చేరాయి.

కర్నూలు హత్య కేసులో ముద్దాయికి జైలు శిక్ష

అడిషనల్ సెషన్స్ జడ్జిచే 18 మంది ఖైదుల

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కర్నూలు, అక్టోబరు 18—మహబూబ్ పీరాన్ హత్య కేసులో ముద్దాయి బోయన్నకు అడిషనల్ సెషన్స్‌జడ్జి శ్రీ నారాయణస్వామి గత సోమవారంనాడు 304, 326, 324 సెక్షన్‌లకింద ఆరుసంవత్సరాల కఠినశిక్ష విధించారు.

ఈ హత్య గత సంవత్సరం డిసెంబరులో జరిగింది.

ఆ కేసులో ముద్దాయిలుగా వున్న మరి 18 మందిని నిర్దోషులని తీర్పుచెప్పి, విడిచిపెట్టారు.

1973 సంవత్సరం డిసెంబరు 21 వ తేదీన హత్య జరిగిననాడు ఈ 19 మంది ముద్దాయిలు. ప్రభుత్వోద్యోగుల అధ్యక్షుడు శ్రీ తిరుపతిరావును తంపాలన్న ఉద్దేశంతో అక్రమంగా సమావేశమయ్యారని ప్రాసిక్యూషన్ వాదన. ఆ లక్ష్యసాధనకు ప్రభుత్వ ప్రెస్‌లోనుంచి తిరుపతిరావు బయటకు రాగానే, ప్రెస్ ఆవరణలో ముద్దాయిలందరు దాడిచేశారు. ఆ సందర్భంలో పహబూబ్ పీరాన్ తోక్యం కలుగజేసుకొనగా, అతనిపై దాడిచేసి తీవ్రంగా గాయపరచగా చనిపోయాడు. మరొకవ్యక్తి హనుమంతరెడ్డిని తీవ్రంగా గాయపరచాడు. ఏరుదాటుకుస్వల్పగాయాలు తగిలాయి. అందువల్ల పేరస్తులని ప్రాసిక్యూషన్ వాదన.

ఇందులో కుట్ర ఏమీ లేదని, వాగ్వాదం ముదిరి హత్యత్నగా రెండు గ్రూపుల మధ్య కొట్లాటగా మారిందని జడ్జి తమ తీర్పులో తెలియచేశారు. ఒకటవ ముద్దాయి 304, 326, 324 సెక్షన్‌లకింద నేరం చేసినందున ఆరు సంవత్సరాల కఠినశిక్ష విధించినట్టు ఆ తీర్పులో పేర్కొన్నారు.

కె.సి. కెనాల్ ప్రక్క గ్రామాలకు హెచ్చరిక

మంచినీటి కింద కె. సి. కెనాల్ నీటిని వాడవద్దని కర్నూలు కడప కాలువ ప్రక్కనవున్న గ్రామాల ప్రజలను కలెక్టరు శ్రీ కోనవరామ్ ఒక పత్రికా ప్రకటనలో హెచ్చరించారు. ఒకవేళ త్రాగవలసి వస్తే అనీటిని మరగబెట్టి త్రాగవలసిందని ఆయన కోరారు. కామెర్లవ్యాధి సోకకుండా ఇది అవసరమని ఆయన అన్నారు.

మద్యం పర్మిట్లు మంజూరు చేయడంలో సహకార సంఘాలకు ప్రాధాన్యమివ్వాలని తమిళనాడు ప్రభుత్వం ఉత్పత్తించినట్టు మద్రాసు వార్త.

సైన్స్, ఆర్ట్సుకు ప్రత్యేక కళాశాల

తిరుపతి దేవస్థానం బోర్డు నిర్ణయంపట్ల సిబ్బంది ఆందోళన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తిరుపతి, అక్టోబరు 18— విద్యను అభివృద్ధి చేయడానికి, పోస్టుగ్రాడ్యుయేట్ డిగ్రీ కోర్సులను ప్రారంభించడానికి కూడా, కళాశాలలన్నిటిని కలిపి, సైన్స్, ఆర్ట్సు, కామర్సులకు ప్రత్యేక కళాశాల ఏర్పాటు చేయాలని దేవస్థానం బోర్డు నిర్ణయించడంతో తిరుపతి తిరుపతి దేవస్థానం కళాశాల సిబ్బందిలోనూ, విద్యార్థులలోనూ తీవ్ర ఆందోళన కలిగింది. ఈ కొత్త పథకంకింద తమలో చాలామందికి ఉద్యోగాలు పోతాయని సిబ్బంది భయపడుతున్నారు.

ఎలాంటి కారణం లేదుండా వరుసగా అయిదురోజులు కళాశాలకు హాజరుకాని విద్యార్థి పేరును రోల్సునుంచి తీసివేయాలని బోర్డు నిర్ణయించడంతో విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు.

ఈ కొత్త పథకంవల్ల రకరకాయిష్టతను కళాశాలల సిబ్బంది అనేక విజ్ఞప్తుల ద్వారా తెలియజేసింది. విద్యార్థులు సమ్మె ప్రారంభించారు.

తిరుపతిలో ఏర్పాటుచేసిన రాష్ట్ర సైన్స్ ప్రదర్శన ముగింపు సందర్భంలో ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ రాజగోపాల్‌రాజు ప్రసంగిస్తూ, విద్యార్థులకు, సిబ్బందికికూడా ఎక్కువ సౌకర్యాలు కల్పించడానికి ఈ కొత్త పథకం రూపొందించడంలో దేవస్థానం బోర్డు తాను ఎక్కువ శ్రమ చేసినట్టు చెప్పారు. ఇందువల్ల ఎవరికీ ఉద్యోగాలు పోవని తాను బోర్డు వైస్ చైర్మన్ సిబ్బందికి తెలియ జేసినట్టుకూడా ఆయన చెప్పారు. అయినా సిబ్బంది అర్థం చేసుకోవటంలేదని. అటువంటప్పుడు, ప్రభుత్వంఇచ్చే గ్రాంటుల్లోగాక దేవస్థానం ప్రతిసంవత్సరం 40 లక్షల రూపాయలు ఎందుకు అప్పుపెట్టాలని ఆయన ప్రశ్నించారు.

విద్యార్థుల సమస్యను ప్రస్తావించి, దేవస్థానం మంచినిర్ణయం చేసిందనిచెప్పి, విద్యార్థులు సమ్మెచేయడంలో అర్థంలేదని ఆయన అన్నారు అభివృద్ధికితల్లిదండ్రులు, ఉద్యోగులు, విద్యార్థులు దేవస్థానం వారికు లను సహకరించాలని ఆయన కోరారు.

విద్యాశాఖ డైరెక్టర్ శ్రీ వి. రామచంద్రన్ ముగింపు ప్రసంగంచేస్తూ విద్యార్థులు హుమానిటీస్ కంటే సైన్సు సబ్జక్టుల పట్ల ఎక్కువ ఆసక్తి చూపుతున్నారని, అందువల్ల హుమానిటీస్‌ను కూడా తమ బోధన ద్వారా సైన్స్‌గా చేయాలని అధ్యాపకులను కోరారు.

జిల్లా సైన్సు ప్రదర్శనలను గ్రామాలలో కూడా ఏర్పాటుచేయాలని ఆయన జిల్లా విద్యాశాఖాధికారిని కోరారు.

డాక్టర్ సరస్వతీ చెన్నకేశవన్ బహుమతులు పంచిపెట్టారు. జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ వెంకటరెడ్డి స్వాగతం చెప్పారు.

దులీప్ ట్రోఫీ క్రికెట్ ఫైనల్స్ పోటీలు

పశ్చిమ మండలం జట్టుచే 102 పరుగులకు ఆలౌట్

హైదరాబాద్, అక్టోబర్ 18— నేడిక్కడ ప్రారంభమైన దులీప్‌ట్రోఫీ క్రికెట్ ఫైనల్స్ పోటీలలో వెస్ట్‌జోన్ తొలి ఇన్నింగ్స్‌లో 102 పరుగులకు ఆలౌట్ అయింది

లాల్‌బహదూర్ స్టేడియంలో వెస్ట్‌జోన్ జట్టు, సౌత్‌జోన్ జట్లమధ్య జరుగుతున్న పోటీలో దక్షిణ మండలం జట్టు టాస్ గెలిచి నప్పటికీ, బ్యాటింగ్ అవకాశం వెస్ట్‌జోన్‌కు ఇచ్చింది.

లంచ్ విరామ సమయం అనంతరం 58 నిమిషాలకే వెస్ట్‌జోన్ జట్టు అంతా పెవిలియన్కు చేరుకున్నారు. ఈ పోటీ నాలుగు రోజులు జరుగుతుంది.

ప్రసన్న అయిదు, చంద్రశేఖర్ నాలుగు వికెట్లు పడగొట్టారు.

వెస్ట్‌జోన్ జట్టులో ఓపెనింగ్ బ్యాట్స్‌మెన్ సునీల్ గవాస్కర్ పక్కగా ఆడారు. ఆయన 53 నిమిషాలలో 11 పరుగులు చేశారు. తర్వాత కృష్ణస్వామి క్యాచ్ చేయడంతో పెవిలియన్కు

వెస్ట్‌జోన్ తొలి ఇన్నింగ్స్: గవాస్కర్, సి కృష్ణస్వామి, బి చంద్రశేఖర్—11, నాయక్ పి అబిద్ అలీ బి. చంద్రశేఖర్—30, కాంతికార్ ఎల్. బి. డబ్ల్యు చంద్రశేఖర్—1, ఎ. వి. మన్‌కడ్ సి విజయకుమార్ బి ప్రసన్న—1, పోల్కర్ సి కిర్మాని బి. చంద్రశేఖర్—11, గైక్వాడ్ బి ప్రసన్న—3, పర్వీ—బ్యాటింగ్—3, ఎస్ స్ట్రాలు—3.

వికెట్ల పతనం:—1—31, 2—43, 3—44, 4—52, 5—57, 6—61.

బౌలింగ్ వివరాలు:

అబిద్ అలీ 11—6—8—0. విజయకుమార్ 8—0—17—0. చంద్రశేఖర్ 10—2 28—4, ప్రసన్న 5—3—7—2.

కాంత్ జోన్‌కు సెంచుర్ శ్రీ వెంకట రామన్.

ఆసియా హాకీజట్టు ఇండియా రాక

బండీపూర్, అక్టోబరు 18—పాకిస్తాన్‌లో నాలుగు మ్యాచ్‌లు ఆడిన తర్వాత ఆసియా హాకీజట్టు నేటి మధ్యాహ్నం 12-30 గంటలకు వాహా సరిహద్దువద్ద ఇండియాలో ప్రవేశించింది.

విజయ్‌అమృతరాజ్‌కు ప్రథమ స్థానం

మద్రాసు అక్టోబరు 18— 1974—75 సంవత్సరానికి అఖిల భారత లాన్ టెన్నిస్ అసోసియేషన్ రూపొందించిన జాతీయ స్థాయి టెన్నిస్ క్రీడాకారుల జాబితాలో శ్రీ విజయ్‌అమృతరాజ్‌కు ప్రథమ స్థానం లభించింది. ద్వితీయ స్థానం శ్రీ రామనాథన్ కృష్ణన్ పొందారు.

శ్రీ విజయ్ సోదరుడు అశోక్ అమృతరాజ్ జూనియర్లు జాబితాలో ప్రథమునిగా వచ్చారు. మహిళలలో మిస్ సుసాన్ దాస్ ప్రథమ స్థానం తిరిగి పొందారు.

ర్యాంకులువారీగా పేర్లు: 1. విజయ్ అమృతరాజ్, 2. ఆర్. కృష్ణన్, 3. జగజిత్ సింగ్— 4. జైదీప్ ముఖర్జీ, కళ మీనన్

శ్రీకాశవాణి

ఆదివారం అక్టోబరు 20

విజయవాడ

ఉ॥ 7-15 రామాయణ కాలరాజ ధర్మ నిర్వహణేబుషీణాం ప్రాధాన్యం ప్రసంగం అక్కిరాజు వెంకటేశ్వరశర్మ, 7-30 చెళుకులు రేడియోకార్టూన్, 8-20 విజయదశమి రూపకం, మా॥ 10-00 రయిస్‌ఖాన్:సితార్, 11-00 కిషోర్ అమోన్‌కర్: గాత్రం, 1-20 చిత్రరంగిణి, 2-10 ఎం. జోగులాంబ, సా॥ 7-00 రసమాధురి, 7-15 మన ప్రణాళిక ప్రగతి పాలతోడు గ్రామం, 7-45 నడుస్తున్న చరిత్ర, 8-00 యువవాణి:కదంబ కార్యక్రమం సమర్పణ: విజయవాడ సంస్కృతి సమాజ్, 9 30 నీడలేని ఆడది సంక్షిప్త శబ్దచిత్రం, 10-30 నిక్కిల్ నీల, కుంజామణి: వేణువు యుగళం, 11-00 డి. కె. పట్టమ్మాళ్: గాత్రం

హైదరాబాద్ — ఎ

ఉ॥ 8.40 సూక్తిముక్తావళి: ఎ. వి. మాని లామణి, 8-20 శెనుబాయి, 9-30 మీరు కోరినవాటలు, మా॥ 1-10 చిత్రసీమ, 1-30 రంగవల్లి, 2-10 బాలవినోదం, 3-00 ప్రతుకుజీవితం—నాటిక—పరుచూరి మూలం, సా॥ 5-30 గోవిందరావు దంతాలే, 7-15 యువకళాకుల అనుభవాలు రూపకం, 8-50 జానపదగేయాలు: కూర్పు, సమర్పణ:వింగ మూరి సీతాదేవి, 9-10 చిత్రసీమ, 9-30 ఉయివిన్యాసం 9-45 చిత్రసీమ.

మద్రాసు — బి

ఉ॥ 7-45 చిదంబరం ఎస్.జయరామన్, 9-10 అటవిడుపు సమర్పణ సారథిబిల్డింగ్స్ రేడియో లినవింగర్క్లబ్. మా॥ 1-30 'కన్నవారి కలలు' సంక్షిప్త శబ్దచిత్రం. సా॥ 4-30 పాశ్చాత్య సంగీతం, 9-15 స్పాట్ లైట్, 10-00 పాశ్చాత్య సంగీతం.

ESTD 1921 P.S. తారపాలిన్స్ అండ్ కంపెనీ
లారీలకు, బస్సులకు, పడవలకు, ఫ్యాక్టరీలకు, మీకుకావలసినపైజులలో లభించును
పేనుపోతుల సూర్యనారాయణదాసు అండ్ సన్స్
ఫోన్ నెం 135 సామర్లకోట మెయిన్ రోడ్

వర్గీకృత ప్రకటనలు

కావలెను

ఒక ప్రైవేటు నర్సింగ్ హోంకు ఒక డాక్టరు ఒక లేడీడాక్టరు, రెండు క్వాలిఫైడ్ నర్సులు కావలెను క్వార్టర్లు ఇవ్వబడును. అర్హత పరియు అనుభవమునుబట్టి జీతము. కనీసం 2 సం॥లు పనిచేయుటకు సిద్ధపడాలి. బాక్స్ నెం140,c/o ఆంధ్రజ్యోతి,విజయవాడ-10కు దరఖాస్తు చేయాలి.

ప్రకటన

ది. 12—10—1974 గల ఆంధ్రజ్యోతి దిన పత్రికలో శ్రీ సత్తిరాజు వెంకటసుబ్బారావు. అడ్వొకేటు, తన క్షయించుయున శ్రీమతి రూన్సిలక్ష్మి సంతాయిషీ పొందితి నని ప్రకటించిన నోటీసు సంగతులన్నియు సత్యదూరములనిన్నీ, సదరు ప్రకటన పైతగు చర్యలు తీసుకొనబడుచున్నవనిన్నీ, శ్రీ కొల్లా సూర్యనారాయణ అను వ్యక్తి ప్రేరేపణచే సదరు ప్రకటన చేయంబడియుండుననిన్నీ యావన్మందికి ఇందుమూలముగా తెలియచేయమని నా క్షయించుయున శ్రీ తిరుపులెట్టి నారాయణరావు సంతాయిషీ ఇచ్చియున్నాడు. పాలవర్తి ధర్మరాజుశర్మ, ది.17-10-74. అడ్వొకేటు,విజయవాడ-2

పెండరు నోటీసు

గుడ్లవల్లేరు గ్రామ పంచాయతీ

కృష్ణాజిల్లా గుడివాడ తాలూకా గుడ్లవల్లేరు గ్రామ పంచాయతీకి 1974-75 సం॥నకు స్టేషనరీ సామాగ్రిలు సప్లయిచేయుటకు 4—11—74 తేదీ సోమవారం మధ్యాహ్నం 3-00 గం॥వరకు గుడ్లవల్లేరు గ్రామ పంచాయతీ కార్యనిర్వహణాధికారిచే గాని, వారివలన అధికారము పొందినవారిచే గాని గ్రామ పంచాయతీ కార్యాలయములో సీల్డు పెండర్లు తీసుకొనబడును. అదేరోజు హాజరయిన పెండరుదార్ల సమక్షమున వచ్చిన పెండర్లు తెరువబడును. పెండరు డిపాజిట్టు లేని పెండర్లు అంగీకరింపబడవు. పెండరు షెడ్యూలు కరీదు రు.1-50లకు పొందినదరు షెడ్యూలుపైన పెండరుప్రాపు ఇవ్వబడెను. ఇతర వివరములు ఆఫీసు పనిచేయు వేళలందు తెలుసుకొనవచ్చును.

డిపాజిట్టు రు. 50/—

(సం) వి. వెంకటేశ్వర్లు,
కార్యనిర్వాహణాధికారి.

INPB

నాలుగవ వార్షికోత్సవం
అక్టోబరు 19వ తేదీ 1974
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి
శ్రీ జె. వెంగళరావు
ముఖ్య అతిథిగా పాల్గొంటారు.
ఆంధ్రప్రదేశ్ పరిశ్రమల మంత్రి
శ్రీ పి. బసిరెడ్డి
అధ్యక్షత వహిస్తారు.

నాలుగు సంవత్సరాల ప్రాయం

1970 సంవత్సరం ఆగస్టులో భారత రాష్ట్రపతి మా సంస్థకు ప్రారంభోత్సవం చేశారు. అప్పుడు మేము 11 పైజులలో 1.5 లక్షల బేరింగుల ఉత్పత్తి ప్రారంభించాము. అప్పటి టర్నోవరు 14 లక్షల రూపాయలు. 1974 నాటికి 85 పైజులలో 17 లక్షల బేరింగులను తయారు చేయగలిగాము. టర్నోవరు 3 కోట్లకు చేరుతున్నది. అప్పుడాలలో, ఉత్పత్తిలో సాధారణంగా ఆలోచించారన్నా ఇది ఎక్కువ. అనుభవంలో ఒక దశను చేరుతున్న వారు మాత్రమే ఈ పరిణామాన్ని సాధించగలరు.
అంతే కాదు.
మేము ఇంకా అభివృద్ధి చెందుతున్నాము—7 కోట్ల అరీదుచేసే 30 లక్షల బేరింగులవరకు ఉత్పత్తిని పెంచబోతున్నాం—ఇంకా పాలా రకాల కొత్త సైజులలో కూడా ఉత్పత్తి జరుగుతుంది.
బేరింగుల ఉత్పత్తిలో ప్రపంచంలోనే ప్రథమస్థానం వహిస్తున్న జపాన్‌కు చెందిన కోయో సీకో కో లిమిటెడ్ సహకారంతో నాణ్యతలో అత్యున్నతస్థాయి నందుకున్నాం. ఈ విషయం విదితమయింది. ఉన్నతస్థాయి నాణ్యతను కలవు కొనాలని. మా వినియోగదారులకు కోరిన వెంటనే సప్లయి జరగాలని మా ప్రయత్నం. ఆటో మొబైల్స్, ట్రాక్టర్లు, ఎలక్ట్రిక్ మోటార్లు, పంపులు, మోటారు సైకిళ్ళు, స్కూటర్లు డీసెల్ ఇంజన్లు, మెషీన్‌టూల్స్, మట్టితవ్వే యంత్రాలు కన్వేయర్‌లలో కోయో—ఇండియా బాల్, రోలర్ బేరింగులను ఇప్పుడు విస్తృతంగా ఉపయోగిస్తున్నారు.
మేము ఆ స్థాయికి చేరుకోవడానికి సహాయపడిన వారి అభిమానం ఇలాగే కొనసాగుతుందనే విశ్వాసంతోను. నాణ్యతలు ఉన్నత ప్రమాణాలను నిలబెట్టకొనగలమన్న ఆత్మవిశ్వాసంతోను ఈ అయిదవ సంవత్సరాన్ని ప్రారంభిస్తున్నాము.
వీటన్నిటిని మించి స్వావలంబనను సాధించాలనే ప్రయత్నానికి పునరంకితం అవుతున్నాం
ఒరిజినల్ ఎక్విప్‌మెంట్ మాన్యుఫాక్చరర్స్ నుంచి. వినియోగదారుల నుంచి. డీలర్ల నుంచి సహాయం. సహకారం లభించినట్లయితే ఈ అభివృద్ధి సాధ్యమయేదికాదు.
వారికి మా హృదయపూర్వక కృతజ్ఞతలు

Koyo-India
Ball and Roller Bearings

INPB
INDO-NIPPON PRECISION BEARINGS LTD.
Moula Ali, Hyderabad - 500 040.
A Subsidiary of
Andhra Pradesh Industrial Development Corporation Ltd.
In Technical Collaboration with
Koyo Seiko Company Limited, Japan.



మీ అభిమాన హాస్యనట చక్రవర్తి రాజబాబు తన జన్మదినోత్సవ సందర్భంగా 20-10-74 రాత్రి 9-30 గంటలకు వివిధ భారతి కేంద్రాల ద్వారా తిరపతి చిత్రాన్ని గురించి మీతో ముచ్చటిస్తారు.

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-10. Editor : Narla Venkatcswara Rao